నవతెలంగాణ 1
మెదక్
ఆదివారం | 28 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

మండుతున్న ఎండలు.. నిర్మానుష్యంగా రోడ్లు



నవతెలంగాణ-న్యాల్‌కల్

గత కొన్ని రోజులుగా భానుడి భగభగలు తీవ్ర రూపం దాల్చింది. ఉదయం ఏడు నుంచే ఎండలు మండిపోతు న్నాయి. దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే జహీరాబాద్-బీదర్, మెటల్‌కుంట-అల్లాదుర్గ్ రోడ్లు సైతం నిర్మానుష్యంగా కనిపిస్తు న్నాయి. అంటే ఎండల తీవ్రత ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఎండల తీవ్రత వల్ల వ్యాపా రస్తులు, రైతులు, కూలీలు నానా అవస్థలు పడుతున్నారు. కాగా ఎండల తీవ్రత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలెవరూ బయట తిరగొద్దని నిపుణులు సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్పా వెళ్లొద్దని.. ఒకవేళ వెళ్లినా తగు జాగ్రత్తలు తీసుకోవాలంటన్నారు. శరీరంలో తేమశాతం తగ్గకుండా తగినంత నీరు తాగాలని సూచిస్తున్నారు.

పోలీస్ అధికారులతో ఎస్పీ సమీక్షా సమావేశం



నవతెలంగాణ-సంగారెడ్డి

మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా సంగారెడ్డిలోని పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో ఎస్పీ చెన్నూరి రూపేష్ శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా అధి కారులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండా లన్నారు. తమ ఏరియాలో గల పోలింగ్ రూట్స్, పోలిం గ్ లొకేషన్స్ తెలిసి ఉండాలన్నారు. అధికారులు సిబ్బంది వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమ న్వయం కలిగి..ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవడానికి కృషి చేయాలన్నారు. జిల్లాలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా చెక్‌పోస్టుల నిర్వహణ ఉండాలని సూచించారు. ఎన్నికలను ప్రభా వితం చేసే ఎ ఇతరములు అక్రమ రవాణా జరిగిన జిల్లా ప్రజలు నేరుగా జిల్లా పోలీసులకు లేదా సి.వి జిల్‌కు సమాచారం అందించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.



బీఆర్‌ఎస్ పార్లమెంట్ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్

పట్టణంలోని దత్తగిరి కాలనిలోజహీరాబాద్ పార్లమెంట్ కార్యాలయాన్ని స్థానిక శాసనసభ సభ్యులు కొన్నింటి మాణిక్‌రావు శనివారం రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్యకర్తలు, నాయ కులు రోజువారీగా తమ తమ గ్రామాల్లోని బూత్‌ల్లో పనిచేసి కార్యాలయంలో తమకు అవసరమైన ఫీడ్ బ్యాక్‌ను అందించి, పార్టీ స్థితిగతులపై చర్చలు జరిపేందుకు ఒక వేదిక కోసం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించినట్టు చెప్పారు. జహీరాబాద్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థిగా ఉద్యమకారుడైన గాలి అనిల్ కుమార్ విజ యం కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త తమ శక్తి మేర కష్టపడి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్నికల సమన్వయకర్త దేవీప్రసాద్, పట్టణ మాజీ అధ్య క్షుడు సయ్యద్ మోహియోద్దీన్, మొహమ్మద్ యఖుబ్, మండల అధ్యక్షుడు తట్టు నారాయణ, మాజీ చైర్మన్లు మొహమ్మద్ తంజిమ్, ముత్యాల చందు, మాజీ కౌన్సి లర్లు నామ రవికిరణ్, మొహమ్మద్ అబ్దుల్లా శాంతినగర్, మొహమ్మద్ పర్వేజ్, హి రు రాథోడ్, భీమ్‌రావు రాథోడ్, గోపాల్ మిర్జంపల్లి, నాయకులు పాల్గొన్నారు.



భెల్‌లో ప్రపంచ భద్రత దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురంలోని భెల్ కంపెనీలో శనివారం భద్రతా విభాగం మరియు సెంట్రల్ సేఫ్టీ కమిటీ ఆధ్వర్యం లో ప్రపంచ భద్రతా దినోత్సవం మరియు ఆరోగ్యం వేడుక లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భెల్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కేబి రాజా, శ్రీనివాసరావు మరియు డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ప్రవీణ్ కుమార్, సంగారెడ్డి జిల్లా ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీవిద్య హాజరై ప్రసంగించారు. కార్మికులు భద్రతాపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వాటి ప్రాముఖ్యతను అతిథులు ప్రసంగించారు. పర్యావరణంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు వాటి ప్రభావం పై అక్కడికి వచ్చిన వారందరికీ ప్రముఖులు సందే శాన్ని అందించారు. అనంతరం వివిధ విభాగాలలో నిర్వహించిన పోటీలకు గాను గెలుపొందున వారికి అతిథు లు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో భెల్ అధికార యూనియన్ అధ్యక్షులు కృష్ణంరాజు, జనరల్ మేనేజర్ విజయసాగర్, డిఆర్వోలు, యూనియన్ నాయకులు, అసోసియేషన్ ప్రతినిధులు, సెంట్రల్ సేఫ్టీ కమిటీ సభ్యులు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రతా పతాకాన్ని ఎగురవేశారు.



వాహనాల తనిఖీలో రూ.6,38,350 నగదు పట్టివేత

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

వాహనాల తనిఖీలో రూ.6,38,350 నగదు పట్టుకున్నట్టు రూరల్ ఎస్‌ఐ అపూర్వ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సీపీ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుంచి శనివారం సాయంత్రం ఐదు గంటల వరకు సిద్దిపేట రూరల్ పీఎస్ పరిధిలో గల రాఘవాపూర్ బస్టాండు, లక్ష్మీదేవి పల్లి చౌరస్తా, పుల్లూరు క్రాస్ రోడ్, బూరుగుపల్లి క్రాస్ రోడ్‌లో వాహనాల తనిఖీలు చేపట్టినట్టు చెప్పారు. ఈ తనిఖీల్లో గుడిమళ్ళ ప్రకాష్ నుంచి రూ.2,05,950 , అవినాష్ దశరథ్ పవార్ నుంచి రూ.1,40,000, గుర్రం విజయ్ కుమార్ నుంచి రూ.67,000, మహమ్మద్ హఫీజ్ నుంచి రూ.55,900, జావేద్ షా నుంచి రూ.1,10,000, నేలమ డుగు జగన్మోహన్ రెడ్డి నుంచి రూ.59,500 పట్టుకున్నట్టు ఎస్‌ఐ తెలిపారు. ఈ నగదుకు ఎలాంటి ఆధారాలు చూపకుండా తీసుకువెళుండడంతో పట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ శ్రీను, సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫినాయిల్ తాగిన వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-రాయపోల్

అనుకోకుండా నీళ్లకు బదులు ఫినాయిల్ తాగిన వృద్ధురాలు గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన పంబాల నర్సమ్మ(75) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుంది. ఈనెల 9న నీళ్ల బాటిల్ అనుకుని.. లైజోల్ ఫినాయిల్ తాగింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స కోసం గజ్వేల్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం లక్ష్మక్కపల్లి ఆర్వీఎం ఆసుపత్రికి, అనంతరం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందింది. మృతురాలి కోడలు భారతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘుపతి తెలిపారు.



ఉపాధి హామీ కూలీలకు ఓఆర్‌ఎస్

నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని గంగారం గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు శనివారం ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ రవి మాట్లాడుతూ.. గ్రామంలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ప్రతిరోజు 180మందికి పైగా కూలీలు పనిని వినియోగించుకుంటు న్నారని, కొలతలు ప్రకారం పనులు చేయిస్తున్నామన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అందరికీ ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందజేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు ఉన్నారు.

పాఠశాలలకు.. మహార్దశ పట్టేనా!





- మనఊరు-మన బడి మాదిరే...
- పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనకు శ్రీకారం
- జూన్ నాటికి పనుల పూర్తికి కసరత్తు
- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు నిధులు
- ఎస్‌హెచ్‌జీ ఆధ్వర్యంలో పాఠశాలల అభివృద్ధి పనులు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన కోసం గత ప్రభుత్వం చేపట్టిన మన ఊరు-మన బడి కార్యక్రమం కొనసాగింపుగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పనులు చేపట్టింది. పాఠశాలల అభివృద్ధి కోసం విద్యా శాఖ కార్యాచరణ రూపొందించింది. ఇప్పటికే స్కూల్ యాజమాన్య కమిటీల బదులు కొత్త ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసింది. గత ప్రభుత్వంలో ఎంపిక చేసిన పనులు పూర్తి చేయడంలో జాప్యం జరిగింది. పాఠశాలల పునప్రారంభం నాటికే మంజూరైన పనుల్ని పూర్తి చేసేందుకు నిర్మాణ పనుల్ని స్వయం సహాయ సంఘాల మహిళలకు అప్పజెప్పనున్నారు.

గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల్ని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని చేపట్టింది. మూడు దశల్లో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలకు 12 రకాల మౌళిక సదుపాయాల్ని కల్పించేందుకు కార్యాచరణ రూపొందించారు. మొదటి దశలో చేపట్టిన పనుల్లోనే వేగం కనిపించింది. రెండో దశలో గుర్తించిన పనులు నత్తనడకన సాగాయి. ముఖ్యంగా రూ.30 లక్షలకు పైబడిన వ్యయంతో చేపట్టిన పనులకు బిల్లులు రాక కాంట్రాక్టర్లు పనుల్ని మధ్య లోనే వదిలేశారు ఇంతలోనే ఎన్నికలొచ్చి ప్రభుత్వం మారింది. దీంతో రెండో దశ మంజూరైన పనులు, మూడో దశలో చేపట్టాల్సిన పనులు పక్కన పడ్డాయి. రాష్ట్రంలో కొత్త గా ఏర్పడిన ప్రభుత్వం కూడా ప్రభుత్వ పాఠశాలలకు మహ ర్దశ వచ్చేలా చేసేందుకు పూనుకుంది. సంగారెడ్డి జిల్లాలో1262 ప్రభుత్వ పాఠశాలలున్నాయి.. మెదక్ జిల్లాలో 923, సిద్దిపేట జిల్లాలో 976 స్కూల్స్ ఉన్నాయి. వీటిల్లో మొదటి, రెండో దశల్లో కొన్ని స్కూళ్లల్లోనే పనులు చేపట్టారు. అవి కూడా సగం వరకు పూర్తవ్వలేదు దీంతో రాష్ట్ర ప్రభ ుత్వం మూడు జిల్లాల్లోని పాఠశాల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు నిధుల్ని మంజూరు చేసింది.

2 వేల పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు..

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 2 వేల ప్రభుత్వ పాఠశాల్లో మౌళిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. సంగారెడ్డి జిల్లాలో 763 ప్రభు త్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కింద అభివృద్ధి చేయ నున్నారు. ఇందు కోసం రూ.27 కోట్ల నిధుల్ని కూడా ప్రభు త్వం మంజూరు చేసింది. మెదక్ జిల్లాలో 500, సిద్దిపేట జిల్లాలో 750 స్కూల్స్‌ల్లో వివిద రకాల పనులు చేపట్టేం దు కు నిధుల్ని మంజూరు చేశారు. గుర్తించిన పనుల్ని చేపట్టేం దుక పబ్లిక్ హెల్త్, పంచాయతీరాజ్, టీఎస్‌ఈడబ్ల్యూ ఐడీసీ, ఇరిగేషన్ ఇంజనీరింగ్ శాఖలకు అప్పజెప్పారు. ఆయా ఇంజ నీరింగ్ విభాగాలు చేపట్టాల్సిన పనులను గ్రౌం డింగ్ చేస్తు న్నారు. మరికొన్ని పనులు ఇప్పటికే ప్రారంభ మయ్యాయి. పనులు చేపట్టేందుకు అవసరమైన నిధుల్లో 25 శాతం డబ ్బుల్ని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఖాతాల్లో జమ చేశారు.

జూన్ నాటిని పనులు పూర్తయ్యేనా..

ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల్ని కల్పించేం దుకు చేపట్టే పనులు పాఠశాలల పున ప్రారంభం నాటికి పూర్తయ్యేనా అనేది అనుమానంగా మారింది. గత ప్రభుత్వం కూడా ఏ ఏడాదిలో మొదలు పెట్టిన పనుల్ని ఆ ఏడాదిలోనే పూర్తి చేయాలని చెప్పింది. కానీ.! రెండేళ్లలల్లో చేపట్టిన పను ల్లో 60 శాతం కూడా పూర్తవ్వలేదు. రూ.30 లక్షలకు పైబడి న వ్యయంతో చేపట్టిన పనుల్లో తీవ్ర నిర్లక్షం కొనసాగింది. బడా కాంట్రాక్టర్లు పనుల్ని దక్కించుకుని సకాలంలో పూర్తి చేయకుండా నత్తకు నడకనేర్పిన చందంగా చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలోనైనా పనులు నిర్ణయించిన సమయానికి పూర్తి చేయాల్సి ఉంది. ఏప్రిల్, మే రెండు నెలల కాలంలోనే పను ల్ని చేయాల్సి ఉంటది. జూన్‌లో బడులు తెర్చితే పనులు చేయడం కష్టమవుతుంది. పాఠ శాలల్లో అవసరమైన నిర్మా ణ పరమైన ప్రహరీ గోడలు, తరగతి గదులు, వంట గదు ం, మరుగుదొడ్లు పనులు చేయాల్సి ఉంటది. వీటికే అధిక సమయం పట్టుద్ది. అదే విధంగా కలర్లు వేయ డం, పర్నీచర్ సమకూర్చడం, కం ప్యూటర్స్ ఏర్పాటు, మంచి నీటి సదుపాయం, ఆట స్థలాలు, క్రీడా వస్తువులు, గ్రంథాల యం, ల్యాబ్ వంట పనులు చేయా లి ఆయా పాఠశాలల్లో మౌళిక సదుపాయాలకు సంబంధించి ఏమి ఉన్నాయి..? ఏమి లేవనే నివేదికల ఆధారంగా పనులు గుర్తించి నిధులు కేటాయించారు. సకాలంలో పనులు జరిగేలా చూడడంతో పాటు బిల్లుల్ని కూడా చెల్లిస్తేనే పనులు జూన్ నాటికి పూర్తయ్యే అవకాశముంది.

763 పాఠశాలల్లో పనులు

సంగారెడ్డి జిల్లాలో 763 ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు ఎంపిక చేయబడ్డాయి. వీటిల్లో వివిద రకాల పనుల కోసం రూ.27 కోట్ల నిధులు అవసరముంది. వీటిని ప్రభుత్వం మంజూరు చేసింది. 25 శాతం నిధుల్ని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఖాతాల్లో జమ చేశారు. సకాలంలో పనుల్ని పూర్తి చేసేందుకు ఆయా ఇంజనీరింగ్ విభాగాలు పనిచేయనున్నాయి. పనులు వేగంగా పూర్తి చేసేందుకు కలెక్టర్ స్థాయిలో రెగ్యులర్‌గా సమీక్షలు జరుగుతాయి.

– వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాధికారి

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- వెంకట్రామిరెడ్డి గెలుపు.. మెదక్ అభివృద్ధికి మలుపు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం, జిన్నారం



అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా వైఫల్యం చెందిందని.. పార్లమెంటు ఎన్నికల్లో గెలిపిస్తేనే హామీలు అమలవుతాయని ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానించడం మరోసారి ప్రజలను మోసగించేందుకేనని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచా రంలో భాగంగా గడ్డపోతారం గ్రామంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శనివారం ఏర్పాటుచేసిన జిన్నారం, గుమ్మడిదల, బొల్లారం మెదక్ పార్లమెంట్ స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణుల కు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడ ుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పదేళ్లపా టు ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందన్నారు. నేడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని అమలు చేయకపోవడంతో పాటు సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తుందని ఆరోపి ంచారు. ఢిల్లీకి గులాం గిరి చేస్తూ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ విజయం అత్యంత ఆవశ్యవ ున్నారు. సమర్థుడు, పరిపాలన దక్షుడు, ఉమ్మడి జిల్లా పై సమగ్ర అవగాహన కలిగిన వెంకటరామిరెడ్డిని గెలిపిస్తే మెదక్ అభివృద్ధికి నిరంతరం పాటు పడతారన్నారు. పదేళ్ల కాలంలో ప్రతిపక్ష పార్టీలను ఏ విషయంలోనూ ఇబ్బంది పెట్టలేదని.. ఇందుకు పూర్తి విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ గత ఐదు నెలల్లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు దిగడంతో పాటు అక్రమంగా కేసులు నమోదు చేస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో అధికారం ఎవరికి శాశ్వతం కాదని.. ఇది కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలని సూచించారు. కార్యకర్తలే వెన్నుముకగా పనిచేస్తున్న బీఆర్‌ఎస్.. ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తుందని తెలిపారు. రాబోయే 13 రోజుల పాటు బూత్ స్థాయి నుండి ప్రచారం వేగవంతంగా జరగ ాలని కోరారు. అనంతరం బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్య కమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, గుమ్మడిదల జెడ్పీటీసీ కుమార్ గౌడ్, మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు రాజేష్, హనుమంత్ రెడ్డి, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పాస్ బుక్కులు రానందునే నా తండ్రి మృతి!

నవతెలంగాణ-సంగారెడ్డి

ధరణి పోర్టల్ వచ్చాక రెవెన్యూ శాఖ అధికారులు తమ భూమి పాస్ పుస్తకాలు ఇవ్వకపోవడంతో.. బెంగ పెట్టుకుని తన తండ్రి గంజిగూడెం శ్రీనివాస్ అనే రైతు చనిపోయాడని సంగారెడ్డి పట్టణానికి చెందిన సంతోష్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వతంత్ర సమరయో ధుడైన తన తాత గాంజీగూడెం మల్లయ్యకు అప్పటి ప్రభు త్వం హుగ్గెలి గ్రామంలో 5 ఎకరాల భూమిని కేటాయించిం దన్నారు. మల్లయ్య 1990లో మృతి చెందడంతో ఆయన భార్య లక్ష్మమ్మ పేరు పై పట్టా మార్పు చేశారన్నారు. లక్ష్మమ్మ 2015లో మరణించగా.. వారి ఏకైక సంతానమైన తన పేరుమీదకు భూమిని మార్చాలని గాంజిగూడెం శ్రీనివాస్ ఎన్నోసార్లు అధికారులను వేడుకున్నాడని.. అయి నా మార్పు జరగలేదని సంతోష్ తెలిపారు. ధరణి పోర్టల్ రావడంతో పాస్ పుస్తకాలు సైతం అధికారులు ఇవ్వలేదన్నారు. ఎన్ని పర్యాయాలు అధికారుల దృష్టికి తీసుకువచ్చినా స్పందించ లేదని, ఆ బాధతో తన తండ్రి గుండెపోటుతో గత నెలలో మృతి చెందాడని ఆరోపించాడు. అధికారులు ఇప్పటికైనా తమ సమస్యను పరిష్కరించాలని సంతోష్ విజ్ఞప్తి చేశారు.

సంపద సృష్టికర్తలు కార్మికులు..

కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలి

రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జి.జయరాజు

నవతెలంగాణ-సదాశివపేట



సమాజంలో దేశ సంపదను కార్మిక వర్గం, రైతులు మాత్రమే సృష్టిస్తున్నారని.. సంపద సృష్టించే వారికి శ్రమకు తగ్గ వేతనం రావడం లేదని, రైతులకు గిట్టుబాటు ధర అందడం లేదని.. కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జి.జయరాజ్ అన్నారు. మే డే సందర్భంగా నిర్వహిస్తున్న ఆటల పోటీల్లో భాగంగా రెండో రోజైన శనివారం స్థానిక మోనా ప్లే స్కూల్‌లో చెస్, క్యారం పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ.. సమాజంలో శ్రమ లేనిది ఏ వస్తువూ ఉత్పత్తి కాదన్నారు. రైతులు, కార్మికులు మాత్రమే దేశ సంపదను సృష్టిస్తున్నారన్నారు. సంపద సృష్టించే వారికి మాత్రం పనికి తగ్గ ఫలితం రావడం లేదన్నారు. సంపద ఒక్కరు సృష్టిస్తే.. పాలకవర్గాలు మాత్రం పెట్టుబడుదారులకు రాయితీలు ఇస్తున్నారన్నారు. వర్షంలో కార్మికుడు పనిచేసి శ్రమపడి వస్తు వులు ఉత్పత్తి చేస్తే ఆ వస్తువులను అమ్ముకునే పెట్టుబడు ద ారులు కోట్ల రూపాయలు లాభాలు అర్జిస్తున్నారన్నారు. శ్రమ చేసే కార్మికుడు మాత్రం అరాకుర జీవనం సాగిస్తున్న పరి స్థితి ఉందన్నారు. కార్మికు అనుకూలంగా ఉన్న చట్టాలను మొత్తం పెట్టుబడుదాలకు అనుకూలంగా తయారు చేస్తున్నా రు. రాబోయే కాలంలో కార్మికుల రైతులు ఐక్యంగా పాలక వర్గాలపై పోరాటాలు నిర్వహించిన అవసరం ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో భవిత జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలరాజు మాట్లాడుతూ.. సీఐటీయూ సంఘం కార్మికుల సమస్యల కోసం పని చేస్తూనే కాకుండా ఆటల పో టీలు నిర్వహించడం శుభ పరిణామమన్నారు. ఈ ఆటల పోటీల్లో పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్, మేడే నిర్వహణ కమిటీ సభ్యులు మల్లేశం, శ్రీనివాస్, జి శ్రీనివాస్, నాగరాజు స్వామి ి, ప్రశాంత్, మోనా ప్లేస్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

- ప్రభుత్వ క్యాంప్ కార్యాలయంలో పాస్టర్లతో సమావేశం
- బీఆర్‌ఎస్‌కు మద్దతివ్వాలాంటు ప్రార్థనలు
- ఈసీకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు
- ఎన్నికలు పూర్తయ్యే వరకు నియోజకవర్గానికి దూరంగా ఉంచాలని విజ్ఞప్తి

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాస్టర్లతో సమావేశం నిర్వహించిన పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిపై చర్యలు తీసుకోవా లని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి ఈసీని కోరారు. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఎన్నికల కోడ్‌ను ఉల్లంగించాడంటూ శనివారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయడంతో పాటు, ఈసీకి మెయిల్ ద్వారా ఫిర్యా దు చేశారు. అనంతరం ఎన్నికల కార్యాలయం ఎదుట నిరస న తెలిపారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడు తూ.. ప్రభుత్వ క్యాంప్ కార్యాలయంలో బీఆర్‌ఎస్‌కి మద్దతు ఇవ్వాలంటూ చర్చి పాస్టర్లతో ప్రార్ధనలు నిర్వహించి కోడ్ ఉల్లంఘనకు పాల్పడ్డారని లేఖలో పేర్కొన్నారు. మతాల వారిగా సమావేశాలు నిర్వహించి ప్రమాణం చేయించి ఎన్ని కల్లో లబ్ది పొందాలని చూడడం సరికాదన్నారు. మే 4న పాస్టర్లతో సమావేశం ఏర్పాటు చేసి క్రిస్టియన్లను మభ్యపె ట్టడంతో పాటు ఈద్ ఉల్ మిలాప్ కార్యక్రమం ద్వారా ముస్లి ంలను ఆకట్టుకునే కుటిల ప్రయత్నం చేస్తున్నారని ఆరోపి ంచారు. మతాల ద్వారా ప్రజల సెంటిమెంట్లను అడ్డం పెటు ్టకుని పార్లమెంట్ ఎన్నికల్లో లాభపడాలని చూడడం సిగ్గుచేట న్నారు. ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడుతున్న ఎమ్మెల్యే మహి పాల్ రెడ్డిపై చర్యలు తీసుకోవడంతో పాటు ఎన్నికలు అయ్యే వరకు పార్లమెంట్ పరిధిలో ప్రచారంలో పాల్గొనకుండా బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి సామయ్య,పట్టణ కార్యదర్శి అబ్దుల్లా పాషా,ఏఐటీయూసీ కార్యదర్శి ప్రసాద్, ఎట్టయ్య, హమీద్, రమేష్, రవి, సాయిలు, ఆసిఫ్, సునంద, జ్యోతి, వెంకట్రావ్, కిషన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అంతారంలో నీటి ఎద్దడి..

నవతెలంగాణ-మునిపల్లి



మండలంలోని అంతారం గ్రామంలో గల ఎస్సీ కాలనీలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది. గత రెండు మూడు నెలలుగా ఇదే పరిస్థితి నెలకొన్నదని స్థానికులు వాపోతు న్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శికి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ అయిన మండల తహసీల్దార్‌కు విన్నవించి నప్పటికీ పట్టించుకోవడం లేదని కాలనీకి చెందిన జంగం నవీన్ కుమార్ ఆరోపించారు. ఈ విషయమై ప్రజావాణిలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ అధికారులు స్పందించడం లేదన్నారు. అధికారులు మొక్కుబడిగా ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేసినప్పటికీ అవి సరిపోడం లేదన్నారు.



చాలా దూరానికి వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి అంతారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో నీటి ఎద్దడి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

ఇదే విషయమై పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌ను వివరణ కోరగా.. అంతారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో నీటి ఎద్దడి అవాస్తవమన్నారు. కంకోలులో రెండు చోట్ల ప్రధాన వాటర్ సప్లయి పైపులైను పగిలిపోవడం వలన నీటి సరఫరాలో రెండు రోజులు జాప్యం జరిగిందన్నారు. ఇందుక ుగాను రోజూ మూడు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించ ామన్నారు. అంతేకాకుండా ఎస్సీ కాలనీ వైపు వెళ్లే పైపులైను వద్ద పెద్ద గేటు వాల్ నిర్మించామని ప్రతి ఇంటికి నీటి సరఫరా అయ్యే విధంగా చూశామన్నారు. నీటి ఎద్దడి మాట సత్య దూరమని ఖండించారు.

ప్రజావ్యతిరేక, మతోన్మాద బీజేపీని ఓడించాలి

- లౌకిక శక్తులు.. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి
- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



ప్రజా వ్యతిరేక, మతోన్మాద బీజేపీని ఓడించాలని.. లౌకిక శక్తులు ఇండియా కూటమి అభ్యర్థులనే గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ పిలుపునిచ్చారు. నారాయణఖేడ్ సీఐటీయూ కార్యాల యంలో శనివారం నిర్వహించిన పార్టీ సమావేశానికి మాణిక్ హాజరై మాట్లాడారు. కేంద్రంలో పదేండ్లుగా అధికా రంలో ఉన్న బీజేపీ.. దేశ సంపదను అంబానీ, అదానీలకు కట్టుబెడుతూ సామాన్యుల నడ్డీ విరుస్తున్నదన్నారు. పదేం డ్లలో యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగ భార త్‌గా మార్చిందని ఆరోపించారు. కార్మిక చట్టాలను రద్దుచ ేస్తూ.. కార్మికుల హక్కులను కాలరాసిందని దుయ్యబట్టారు. దేశానికి అన్నం పెట్టే రైతులకు సున్నం పెటడుతూ.. రైతుల కు వ్యతిరేకమైన రైతు నల్ల చట్టాలను తెచ్చిందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీ చట్టానికి పెద్ద ఎత్తున కేటాయి ంపులు తగ్గిస్తూ.. ఉపాధి కూలీలకు ఉపాధి లేకుండా చేస్తున్న దన్నారు. సంగారెడ్డి జిల్లా కానీ నారాయణఖేడ్ ప్రాంతానికి గానీ బీజేపీ ఏం చేసిందని ప్రశ్నించారు. పరిశ్రమలు, రైల్వే లైన్ నిజాంపేట్ నుంచి బీదర్ వరకు హైవే రోడ్డు విస్తరణ పనులు చేయలేదన్నారు. అంతేకాకుండా అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్నే మారుస్తామంటూ ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షాలు చెప్పడం సిగ్గుచేటన్నారు. ప్రజల మధ్య కులమత వైషమ్యాలు పెట్టి.. ఓట్లు దండుకోవాలని చూస్తున్న బీజేపీకి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. లౌకిక శక్తులు ఇండియా కూటమిని గెలిపిం చి.. రాజ్యాంగం, రిజర్వే షన్లు కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సతీష్, అరుణ్, ప్రజా సంఘాల నాయకులు కాన్సిరాం, సుధాకర్, మాణిక్యం, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మే 6న ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఈద్ మిలాప్



నవతెలంగాణ-పటాన్‌చెరు

వచ్చే నెల 6న పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నియోజకవర్గస్థాయి ఈద్ మిలాప్ కార్యక్రమం నిర్వహి స్తున్నట్టు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. శనివారం పటాన్‌చెరులో నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మత పెద్దలు, బీఆర్ఎస్ మైనార్టీ విభాగం నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రంజాన్ సందర్భంగా ప్రతీ ఏటా నిర్వహించే ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని కొన్ని అనివార్య కారణాల వలన ఈ సంవత్సరం ఏర్పాటు చేయడం జరగలేదని.. ఈ నేపథ్యంలో ఈద్ మిలాప్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ముస్లింలందరూ పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ విజయకుమార్, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, నాయకులు సోమి రెడ్డి, నగేష్ యాదవ్, మెరాజ్ ఖాన్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

జోగిపేటలో బీజేపీ కార్నర్ మీటింగ్



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో శనివారం కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బి.బి పాటిల్ మాట్లాడుతూ.. బీజేపీ 400 సీట్లు సాధించడం పక్కా అని ధీమా వ్యక్తం చేశారు. దేశానికి మోడీ సేవలు అవసరమని, మోడీ తనే దేశ అభివృద్ధి పురోగతి సాధిస్తుందన్నారు. జహీరాబాద్ పార్లమెంటు పరిధిలో తాను ఎంపీగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని గుర్తు చేశారు. ఎస్ఎన్ఏ రోడ్డు కోసం రూ.1600 కోట్ల వరకు మంజూరు చేశారన్నారు. ప్రతి ఒక్కరూ బిజెపికి ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భాస్కర్, బిజెపి జిల్లా నాయకులు అనంతరావు కులకర్ణి, ఆర్. ప్రభాకర్ గౌడ్, జగన్నాథం, సుమన్, జగదీశ్వర్, గంగా జోగినాథ్, గాజుల నవీన్, అనిల్, గోపాల్ రావు, రవీంద్ర గౌడ్, వెంకటేశం, శ్యామా గౌడ్, పట్టణ అధ్యక్షులు శివశంకర్, నాయకులు ఆంజనేయులు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



అంత్యక్రియలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-వట్‌పల్లి

మండల పరిధిలోని దేవూనూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ సతీమణి గుండెపోటుతో శుక్రవారం సాయంత్రం మృతి చెందింది. ఈ విషయం తెల్సుకున్న అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ శనివారం మృతురాలి అంత్యక్రియలో పాల్గొన్నారు. ముందుగా మృతదేహానికి పుష్పగుచ్ఛంతో నివాళ్లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయనతోపాటు మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అశోక్ గౌడ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శివాజీరావు, ఆయా గ్రామాల నాయకులు తదితరులున్నారు.



ఆచార్య సెమిస్టర్ టాపర్స్‌ను అభినందించిన ఏటీఓ

నవతెలంగాణ-జహీరాబాద్

డిగ్రీ ఫలితాల్లో ఒకటి మూడు ఐదు సెమిస్టర్‌లలో ఆచార్య విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి.. 10 / 10 పాయింట్స్‌తో టౌన్ పరిధిలోనే కాకుండా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రథమ స్థానంలో నిలిచిన ఎంపీసీఎస్ విద్యార్థిని కే కే వి.దర్శినిని ఏటీఓ శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు. ప్రతీ గ్రూపులో ప్రథమ స్థానాల్లో నిలిచిన విద్యార్థులందరిని మెమెంటోతో సత్కరించారు. ఈ పోటీ ప్రపంచంలో ఉన్నత స్థానంలో నిలవాలంటే ప్రతీ విద్యార్థి కూడా ఒక ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలన్నారు. సిలబస్‌కు అనుగుణమైన రిఫరెన్స్ బుక్స్ సంపా దించి దానికి అనుగుణంగా చదివినట్లయితే గొప్ప గొప్ప ఉద్యోగాలు పొందవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతల హరి కుమార్, డైరెక్టర్ వెంకట్రామిరెడ్డి, అధ్యాపకులు నందు గౌడ్, రాంప్రసాద్, దత్తు, నర్సింలు, నికిత, నవీన, దీపిక, లావణ్య, ఇస్రాద్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.



మెకానిక్ షాపులో అగ్నిప్రమాదం

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని శ్రీ సాయిరాం ఆస్పత్రి పక్కన ఉన్న బైక్ మెకానిక్ షాప్‌లో శనివారం అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మంటలు వ్యాపించే లోపు.. వెంటనే స్థానిక అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలు ఆర్పి వేయడంతో చుట్టుపక్కన గల వారు ఊపిరి పీల్చుకున్నారు.

నీలం మధుకు మద్దతుగా చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రేపు ఉదయం 11 గంటలకు బొల్లారం మున్సిపాల్టీ పరిధిలో ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కి మద్దతుగా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు ఆటో యూనియన్ నాయకులు, కార్మిక నాయకులు, ఎన్ఎస్‌యూఐ ప్రతినిధులు, అభిమానులు, ప్రతి ఒక్కరు హాజరుకానున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు సకాలంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



(ఫైల్)

నవతెలంగాణ-కోహీర్

రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన రాయిపల్లి గ్రామ చౌరస్తాలో నేషనల్ హైవేపై శుక్రవారం రాత్రి జరిగింది. ఎస్ఐ కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని మదిరి గ్రామానికి చెందిన ఎండి నసిరుద్దీన్(35) కూలి పనులు చేసుకుంటూ రంజ్జోల్ గ్రామంలో నివసిస్తున్నాడు. అయితే శుక్రవారం రాత్రి సమయంలో రాయిపల్లి గ్రామ చౌరస్తాలో గల నేషనల్ హైవే-65పై రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. గాయాలైన అతడిని చికిత్స కొరకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయం



నవతెలంగాణ-సదాశివపేట

మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని బీఆర్ఎస్ 19వ వార్డు ఇంచార్జ్ బరాడి శివ అన్నారు. వెంకటరామిరెడ్డి గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వెంకట్రామిరెడ్డికి ఉమ్మడి మెదక్ జిల్లా తో చాలాకాలం అనుభవం ఉన్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ందని.. ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసిందన్నారు. అధికారంలోకి రాగా నే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని.. ఇప్పటివరకు చేయలేదన్నారు. అలాగే గత పదేండ్లు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ.. తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. మత రాజకీయాలు చేస్తున్న బీజేపీని అడ్డుకోవాలన్నారు. కాబట్టి అభివృద్ధి కావాలంటే అది కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు.

నిబద్ధతతో ఎన్నికల విధులు నిర్వహించాలి

- ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ సమీర్ మాధవ్ కుర్కోటి
- ఏఆర్ఓలు, నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులతో సమీక్ష

నవతెలంగాణ-సంగారెడ్డి

మెదక్ పార్లమెంటు నియోజకవర్గంలో సంగారెడ్డి, పటాన్‌చెరు సెగ్‌మెంట్‌లలో ఎన్నికల నిర్వహణ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా పకడ్బందీ చర్యలు చేపట్టామని ఏఆర్ఓ/రెవెన్యూ అదనపు కలెక్టర్ మాధురి తెలిపారు. లోక్‌సభ ఎన్నికలను పురస్కరించుకుని మెదక్ జిల్లాకు నియమితులైన ఎన్నికల సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి శనివారం సంగారెడ్డి రెవిన్యూ డివిజినల్ అధికారి కార్యాలయంలో పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని సంగారెడ్డి ,పఠాన్ చెర్వు సెగ్ మెంట్ అధికారులు, సెక్టార్ అధికారులు ,నోడల్ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు. పోలీస్ కమిషనర్ రూపేష్ , సంగారెడ్డి రెవిన్యూ డివిజినల్ అధికారి వసంతకుమారి ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో ఎన్నికల నియమావళి అమలు, పోలింగ్, కౌంటింగ్ నిర్వహణకు చేపట్టిన చర్యల గురించి సహాయ రిటర్నింగ్ అధికారి, మాధురి.. అబ్జర్వర్‌కి వివరించారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోసంగారెడ్డి జిల్లాలో సంగారెడ్డి, పఠాన్‌చెరు రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, సంగారెడ్డి నియోజకవర్గంలో 249775, పఠాన్ చెర్వు నియోజకవర్గంలో 413 983, మొత్తం 663758 మంది ఓటర్లు నమోదయ్యారని తెలిపారు. రెండు నియోజక వర్గాలలో



692 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఎన్నికల నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా అన్ని చర్యలు తీసుకున్నామని, సంబంధిత కమిటీలను నియమించి పకడ్బందీ పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. ఎన్నికల వ్యయాన్ని లెక్కించేందుకు ఏర్పాటు చేసిన టీంలు క్షేత్రస్థాయి నుంచి అన్ని విధాలుగా పరిశీలన చేయాలని ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ సమీర్ మాధవ్ కుర్కోటి ఆదేశించారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. పోలీసులు, ఎక్సయిజ్ శాఖల సమన్వయంతో లిక్కర్‌ను కంట్రోల్ చేయాలని నిఘా కట్టుదిట్టం చేయాలన్నారు. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలు నిరంతరం సోదాలు నిర్వహించాలన్నారు.ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ.. ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణం నెలకొని ఉందని, ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు చోటుచేసుకోలేదని పరిశీలకుల దృష్టికి తెచ్చారు. ఓటర్లను ప్రలోభపర్చే చర్యలను నిరోధించేందుకు వీలుగా జిల్లా సరిహద్దుల్లో అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు, నెలకొల్పి నిరంతరం తనిఖీలు జరిపిస్తున్నామని, ఇవే కాకుండా జిల్లా అంతటా డైనమిక్ చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని వివరించారు. సరిహద్దు ప్రాంతం నుండి అక్రమ మద్యం, నగదు, ఇతర వస్తువులు రాకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందో బస్తు నియమిస్తున్నామని, సమస్యాత్మక కేంద్రాల వద్ద ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నామన్నారు. సమీక్ష అనంతరం కలెక్టరేట్ కార్యాలయాన్ని సందర్శించారు సాధారణ ఎన్నికల పరిశీలకునికి క్రాంతి వల్లూరు, సాదరంగా స్వాగతం పలికి పుష్పగుచ్ఛము అందచేశారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎంసిఎంసి కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ కంట్రోల్ రూమ్‌లను పరిశీలించారు. ఎంసీఎంసీ అనుమతి లేకుండా పత్రికల్లో, టీవీ ఛానల్లో రాజకీయ పార్టీలు ప్రకటనలు వేయొద్దన్నారు. ట్విట్టర్, ఫేస్‌బుక్, బల్క్ మెసేజెస్‌లను పరిశీలించాలని, దిన పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే అడ్వర్టైజ్మెంట్లను గుర్తించి ఎక్స్పెండిచర్ నమోదు చేయాలన్నారు. అంతకు ముందు సంగారెడ్డి మండలంలోని ఇస్మాయిల్ ఖాన్ పేట్ గ్రామంలో 4 పోలింగ్ కేంద్రాలను దాశివపేట మున్సిపాల్టీ కేంద్రంలోని సదాశివ్‌పేట్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలో పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కంది మండలం ఇంద్రకరణ్ గ్రామంలో ఎస్ఎస్‌టిటీమ్‌ను సందర్శించారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, లోకల్ పోలీసులు తనిఖీలు పెంచాలని చూచనలు, సలహాలు అందించారు. ఈ సమీక్షలో మెదక్ జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ కృష్ణమూర్తి, డీడీ సోషల్ వెల్ఫేర్ అధికారి అఖిలేష్ రెడ్డి, ఈడీఎస్ సి కార్పొరేషన్ రామాచారి, తహసీల్దార్ దేవదాస్ ,సెక్టార్ అధికారులు, అకౌంటింగ్ టీం అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

మే నెల 1,2,7,8 తేదీల్లో ఎన్నికల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం నియమితులైన పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బందికి మే నెల 1,2,7,8 తేదీల్లో వారికి కేటాయించిన అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో శిక్షణా కార్యక్రమాలు రెండు విడుతల్లో ఉంటాయని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులందరూ విధిగా శిక్షణ కార్యక్రమాలకు హాజరుకావాలని సూచించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. శిక్షణకు హాజరు కానీ ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సంగారెడ్డిలోని పీఎస్ఆర్ గార్డెన్‌లో ఈవీఎంల కమిషనింగ్‌పై నేడు(ఆదివారం) ఉదయం ఏడు గంటలకు ఏఆర్వోలు ఆర్వోలు సెక్టోరియల్ అధికారులకు ఏఎల్ఎంటిలకు, ఇతర సిబ్బందికి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి సంబంధిత అధికారులందరూ హాజరు కావాలన్నారు. శిక్షణకు హాజరైన సిబ్బంది హాజరుతీసుకోవడానికి ఒక ప్రత్యేక సిబ్బందిని ఏఆర్వోలు నియమించాలని, శిక్షణకు అవసరమైన సామాగ్రిని సైతం సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.



సదాశివపేట మండలంలో కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం

నవతెలంగాణ-సదాశివపేట

మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల చైర్మెన్ నిర్మలా జయప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు ఆరూరు, కోనాపూర్, నాగులపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నదన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు చాట్ల సిద్దన్న, మండల ఉపాధ్యక్షుడు దస్తూరి విటల్, ఆరూరు మాజీ సర్పంచ్ మధు తదితరులు పాల్గొన్నారు.

దళితుల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- మాజీ మంత్రి, జహీరాబాద్ ఇన్‌ఛార్జి డాక్టర్ ఏ.చంద్రశేఖర్
- బూట్లు తుడిచి.. ఓట్లు అడిగి

నవతెలంగాణ-జహీరాబాద్

చరిత్రను ఎట్లా తిరగరాసిన దళితుల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమైందని మాజీమంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్ కూతురు సోషల్ మీడియా ఇన్చార్జి డాక్టర్ గిరిజ షెట్కర్‌తో కలిసి శనివారంఎస్సీ సెల్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ రహదారి 65పై ర్యాలీ నిర్వహించారు. అనంతరం షెట్కర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ.. తాను శాసనసభ్యుడిగా గెలిచి ఉంటే నేడు జహీరాబాద్‌కు మంత్రి వర్గంలో స్థానం ఉండేదన్నారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లోనైనా జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కర్‌ను గెలిపించుకోవాలన్నారు. దళితులందరూ ఏకతాటిపైకి వచ్చి కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పదేండ్లు కేసీఆర్ మాటలకు మోసపోయి ఓటేశారని..మరోసారి



అలాంటి పొరపాటు చేయొద్దన్నారు. బీజేపీకి 400 సీట్లు ఇస్తే రాజ్యాంగం మార్చేసే హక్కు పొందుతారన్నారు. దేశంలో మళ్లీ రాజరికం, రాజుల పాలనల చేసేందుకు బీజేపీ కుట్ర పన్నుతున్నదని ఆరోపించారు. మందకృష్ణ మాదిగను మోడీ బుట్టలో వేసుకొని.. దళితులందరూ బీజేపీకే ఓటేస్తాం అన్న భ్రమలో ఉన్నారన్నారు. కానీ అభివృద్ధికి బాటలు వేయని బీజేపీకి ఓటెయ్యొద్దన్నారు.నాటి నుంచైనా పేదలకు ఇండ్లు, భూములు ఇచ్చింది మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. కాబట్టి సురేష్ షెట్కార్‌కు ఓటేసి గెలిపించాలన్నారు.

బూట్లకు పాలిష్ చేస్తూ..


ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి చంద్రశేఖర్ బూట్లు పాలిష్ చేస్తూ ప్రచారం చేయడం గమనార్హం.


బీజేపీ, బీఆర్ఎస్‌లో మాయంలో పడకుండా..


ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ మాదిగ మాట్లాడుతూ.. దళితుల అభ్యున్నతి కోసం అసెంబ్లీలో మొట్టమొదట మాట్లాడిన ఘనత డాక్టర్ ఏ చంద్రశేఖర్‌కే దక్కుతుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మందకృష్ణ మాదిగ మాదిగల పక్షాన కనీసం ప్రచారం చేయలేకపోయారని, నేడు బీజేపీకి ఊడిగం చేస్తూ హెలిక్యాప్టర్‌తో ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ బాబు జగ్జీవన్ రామ్‌ను మంత్రిని చేసిందని, మీరా కుమారిని స్పికర్ గా చేసిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దామోదర రాజ నర్సింహను డిప్యూటీ సీఎం చేసిందని గుర్తు చేశారు. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ బీజేపీతో సాధ్యం కాదని.. బీజేపీలో మాయలో పడొద్దన్నారు. టీపీసీసీ సోషల్ మీడియా కన్వీనర్ డాక్టర్ గిరిజా షెట్కర్ మాట్లాడుతూ.. అంటరానితనాన్ని నిర్మూలించింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గజ్జెల కాంతం, గూట్ల వరప్రసాద్, కూసపాటి శ్రీను, హనుమంతరావు పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, మహమ్మద్ బాక్సుద్ ,ఖాజా మియా, మహమ్మద్ అక్బర్, రాములు యాదవ్, భీమన్న, సాయిలు, లింగారెడ్డి, అశోక్, పెంటన్న, సతీష్ వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు









నవతెలంగాణ-పటాన్‌చెరు

బీఆర్ఎస్ 23వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహ సమీపంలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఒక్కడితో మొదలైన బీఆర్ఎస్ ప్రస్థానం, ఉధృతమై ఉప్పెనగా మారి స్వరాష్ట్ర కలను సాకారం చేసిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు కేసీఆర్ నాయకత్వంలో పోరాడి సాధించుకున్న తెలంగాణను దశాబ్ది కాలంలో దేశానికి ఆదర్శంగా నిలిపిన ఘనత బీఆర్ఎస్‌కి దక్కిందన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని కార్యకర్తల సభ్యత్వం బీఆర్ఎస్‌కు ఉందన్నారు. ప్రతీ కార్యకర్తకు రూ.2 లక్షల ఉచిత ప్రమాద భీమా అందించడంతో పాటు, కష్టసుఖాల్లో అండగా ఉంటున్నామన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, అన్నివర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం.. ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శిం చారు. నేడు మరోసారి ప్రజల పక్షాన ప్రజా ఉద్యమం చేసేందుకు బీఆర్ఎస్ సంసిద్ధమైందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కంది : బీఆర్ఎస్ 23వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కందిలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాణాలు సైతం లెక్క చేయకుండా తెలంగాణ సాధించిన 'తెలంగాణ గాంధీ కేసీఆర్' అని అన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత 9 ఏండ్ల కేసీఆర్ హయాంలో ప్రపంచమే తెలంగాణ వైపు చూసేలా పాలన ఉన్నదన్నారు. కానీ సాధ్యం కానీ హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని.. హామీలు అమలు చేయకుండా దేవుళ్ళ మీద ప్రమాణాలు వేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు.అభివృద్ధి జరగాలన్నా.. ప్రభుత్వంతో అభివృద్ధిని చేయించాలన్నా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులనే గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులూ కసలి బుచ్చిరెడ్డి,మధుసూదన్ రెడ్డి, నంద కిషోర్, ఖాజాఖాన్, డాక్టర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : మండల కేంద్రమైన జిన్నారంలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ ఉద్యమకారుడు, రాష్ట్ర నేత వెంకటేష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ సాధనే ధ్యేయంగా కేసీఆర్ గులాబీ పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధనతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ దశాబ్ద కాలం పాటు రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దారన్నారు. కాగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, సింహారెడ్డి, నీలం మోహన్, బిక్షపతిగౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ,మంద రమేష్, గాండ్ల శ్రీనివాస్, బ్రహ్మేందర్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, సంతోష్‌గౌడ్, నిఖిల్‌గౌడ్, నర్సింగరావు లక్ష్మీ నారాయణ, గోపి, రాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందోల్ నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జె.బాలయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ డిబి. నాగభూషణం, బీఆర్ఎస్ నాయకులు వీరభద్రరావు, చాపల వెంకటేశం, ఖాజా పాషా, వీరేశం, తుపాకుల సునీల్ కుమార్, మహేష్ యాదవ్, బిర్లా శంకర్, గోపాల్, నాయికోటి అశోక్, జిన్నా విజయ్ కుమార్, మల్లేశం, దుర్గేష్, సాయిలు, జహంగీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సేవతోపాటు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి

- షాహిన్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ అబ్దుల్ ఫరాన్

నవతెలంగాణ-జహీరాబాద్

సేవతోపాటు నాణ్యమైన విద్యను అందించేందుకు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో తమ షాహిన్ సంస్థ శాయశక్తుల్లా కృషి చేస్తున్నదని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అబ్దుల్ ఫరాన్ అన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాశాలలో మహమ్మద్ సమీర్, జహీరాబాద్ కళాశాలలో సఫా మహీన్లు రాష్ట్రంలో ప్రథమ ద్వితీయ ర్యాంకులు సాధించారని.. ఇది ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలన్న లక్ష్యంతో తాము పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యను అందిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ప్రతి సంవత్సరం షాహిన్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించి.. ఆ టెస్ట్‌లో ప్రథమ ద్వితీయ తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు రెండేండ్ల పాటు ఉచిత విద్యతోపాటు రూ.1.20లక్షల స్కాలర్షిప్‌ను సైతం అందిస్తున్నామన్నారు.ఆ విద్యార్థులు ఇంటర్ మొదటి ద్వితీ య సంవత్సరంలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధిస్తే వారికి ఉచితంగా ఉమ్రా, హజ్ యాత్రకు



పంపిస్తామని.. ఆ మేరకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించిన సమీర్‌ది నిరుపేద కుటుంబమని.. ఆయన తండ్రి ఆటో నడిపిస్తుండగా.. తల్లి ఇంట్లో బట్టలు కుడుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారన్నారు. విద్యార్థి పట్టుదలతో పాటు.. ఉపాధ్యాయుల కృషి ఫలితంగా నేడు మంచి ర్యాంకు వచ్చిందన్నారు. అలాంటి విద్యార్థులకు తమ విద్యాసంస్థలు ఎల్లవేళలా అండగా ఉంటాయన్నారు. కాగా మొదటి సంవత్సరంలోనే 400పైన మార్కుల సంపా దిం చిన 84 మంది, 430 మార్కులు సంపాదించిన 21 మంది విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో సంగారెడ్డి, జహీరాబాద్ కళాశాలల ప్రిన్సిపాల్స్ మహమ్మద్ అష్రఫ్ అలీ, మహమ్మద్ జుబేర్, ప్రధానోపాధ్యాయుడు ఎక్బాల్ గాజీతదితరులు పాల్గొన్నారు.

59 తులాల వెండి ఆభరణాలు చోరీ



నవ తెలంగాణ-కౌడిపల్లి

59 తులాలు వెండి ఆభరణాలు చోరి అయిన సంఘటన మండల కేంద్రమైన కౌడిపల్లిలోని రాందేవ్ జువెలర్స్ షాప్ లో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. షాపు యజమాని ప్రేమ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. శుక్రవారం సాయంత్రం షాప్‌లో ఆభరణాలు కొనుగోలు చేయడానికి వచ్చిన ఇద్దరు మహిళలతో పాటు ఒక పురుషుడు నగలు చూసి ఇస్తామని చెప్పి మాటలతో మాయ చేసి 30 తులాల సాలెం కడియాలు, 20 తులాల పట్ట గొలుసులు చోరీ చేశారు. శుక్రవారం సాయంత్రం చోరి కాగా అదే రోజు సాయంత్రం ఏడు గంటలకు షాపు యజమాని నగలు చెక్ చేయగా అందులో 59 తులాల వెండి ఆభరణాలు కల్పించడంతో షాపులో ఉన్న సిసి ఫుటేజ్ చెక్ చేస్తే బయటపడింది. 59 తులాల వెండి ఆభరణాల విలువ రూ.45 వేలు ఉంటుందన్నారు. నగలు చోరీ చేసిన వ్యక్తులు ముగ్గురు ఒకే బైక్‌పై వచ్చి చోరీ చేసి ఎత్తుకెళ్లినట్లు సిసి ఫుటేజ్‌లో తేలిందన్నారు. చోరీ చేసిన వ్యక్తులను పట్టించిన వారికి రూ.5 వేల నగదు అందజేస్తానని షాపు యజమాని ప్రేమ్ కుమార్ తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

ప్రగతి పథంలో మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

ప్రిన్సిపల్ హుస్సేన్



నవతెలంగాణ-మెదక్ టౌన్

ఉస్మానియా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల సాహిత్య, సాంస్కృతిక పోటీలలో మన కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్టు ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ఈ నెల మొదటి వారంలో జరిగిన పోటీలలో మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు శ్రీధర్, స్వాతిక, విద్య మనోజ్ఞ, కృపలత అను విద్యార్థులు జానపద గేయ బృంద గానంలో ప్రథమ స్థానంలో నిలిచి ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి రవీందర్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్నారు. నిన్న ఉస్మానియా విశ్వవిద్యాలయ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో వీటిని అందుకున్నారు..

బైక్ అదుపుతప్పడంతో వ్యక్తి మృతి

కాంట్రాక్టర్, పిఆర్ ఏఈ నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

ఎన్నికల సమయంలో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టి రెండు వైపులా గ్రావెల్ వేయకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మోటార్ బైకు అదుపు తప్పి గుగ్లోత్ లక్ష్మణ్ (46) ఇటీవల మృతి చెందాడు. లక్ష్మణ్ శనివారం మధ్యాహ్నం మండల కేంద్రం హవేలీఘనపూర్ నుంచి సుల్తాన్ పూర్ వెళ్ళేటప్పుడు చెరువు కట్టపై ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొని మృతి చెందాడు. మృతుడు లక్ష్మణ్ పడిపోవడంతో గమనించిన తండావాసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు పోలీసులు మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. చెరువు కట్టపై కల్వర్టు వద్ద అసంపూర్తిగా నిర్మాణం ఉండడంతో ప్రమాదం జరిగిందని సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ రేణుక రమేష్, గ్రామస్థులు డిమాండ్ చేశారు.

నీలం మధు రోడ్ షోలో బీఆర్ఎస్‌కు భారీ షాక్



నవతెలంగాణ-నార్సింగి

మండల బీఆర్ ఎస్ పార్టీకి శనివారం భారీ షాక్ తగిలింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం నాటి నుంచి బీఆర్ ఎస్ పార్టీలో ఉన్న నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరి మండల బీఆర్ఎస్ నాయకులను షాక్‌కు గురి చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు రోడ్‌షోలో నార్సింగి ఎంపీటీసీ సత్యనారాయణ, మండల బీఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అంచనూరి రాజేష్, మాజీ ఎంపీటీసీ దొంతి సులోచన దేవదాస్‌లను నీలం మధు, దుబ్బాక నియోజక వర్గం ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

వర్షాలు పడే అవకాశం ఉంది

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి
ఏఓ రాజ్ నారాయణ



నవతెలంగాణ-రామాయంపేట

రాబోయే నాలుగైదు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున వరి కొనుకోళ్లను వేగవంతం చేయాలని రామాయంపేట ఏఓ రాజ్ నారాయణ కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. శనివారం మండల పరిధిలోని కోనాపూర్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుకు కనీస మద్దతు ధర అందించాలనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని రైతులందరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని రైతులను కోరారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం రాబోవు మూడు నుంచి నాలుగు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున వరి కొనుకోళ్లను వేగవంతం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన రైస్ మిల్లులకు చేరవేయాలని ప్రాథమిక సహకార సంఘం అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ప్రాథమిక సహకార సంఘం కోనాపూర్ ద్వారా 6000 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, కొనుగోలు చేసిన రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో వెంటవెంటనే నమోదు చేయాలని సూచించారు. ప్రాథమిక సహకార సంఘం సీఈఓ మల్లారెడ్డి, కోనాపూర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

నివాస పూరిగుడిసె దగ్ధం

15 గ్రాముల బంగారం 8 తులాల వెండి పట్టా పాస్ పుస్తకాలు అగ్నికి ఆహుతి



నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండలం అచ్చంపేట గ్రామంలో నివాస పురిగుడిసె దగ్ధమైన సంఘటన శనివారం మూడు గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. కుటుంబీకులు ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బోడ సత్తయ్య భార్య నీలమ్మ 60 సంవత్సరాలు రోజువారి లాగే ఉపాధి హామీ కూలికి వెళ్లి మధ్యాహ్నం ఇంటికి వచ్చే లోపు పూరి గుడిసె కాలి బూడిద అయింది. ఆ సమయంలో గుడిసెలో ఎవరూ లేనందున ప్రాణాపాయం తప్పిందన్నారు. కుటుంబానికి సరిపడా బియ్యం వంట సామాగ్రి వ్యవసాయ పట్టా పాస్ పుస్తకాలు బ్యాంకు పుస్తకాలు బీరువా వంట సామాగ్రి బట్టలు ఆధార్ కార్డు 15 గ్రాముల బంగారం 8 తులాల వెండి మంటల్లో కాలిపోయి బూడిదయ్యాయని విలపిస్తూ తెలిపారు. నిరాశ్రయులైన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

శస్త్ర చికిత్సకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నగరం తండాకు చెందిన నూనవత్ సరితకు తలలో శస్త్ర చికిత్స జరిగింది. ఈ విషయం తెలుసుకున్న డా.మోహన్ నాయక్ తన మానవత్వాన్ని మరొక సారి చాటుకున్నారు. శాస్త్ర చికిత్స నిమిత్తం సరిత భర్త లాలుకి రూ.15,000/- ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మోహన్ నాయక్ మాట్లాడుతూ సరిత శస్త్ర చికిత్స నుంచి త్వరగా కోలుకొని ఆరోగ్యంగా తిరిగి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. సరిత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ గెమ్సింగ్ రాజు, రమేష్ రవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

మెదక్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం పని చేద్దాం
మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు



తెలంగాణ-నిజాంపేట

మండలపరిధిలోని చల్మేడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చప్పెట ముత్యం రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేరికల సమావేశానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హాజరయ్యారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి సుమారు 350 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కే వెంకటాపూర్ సత్యనారాయణ రెడ్డి ఎమ్మెల్యే రోహిత్ రావుకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెదక్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యక్తి అని అన్నారు. ఇతర పార్టీల అభ్యర్థులు అగ్ర కులాలకు చెందిన వారన్నారు. నీలం మధు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి కాబట్టి అతని విజయం కోసం మనమంతా కష్టపడి పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ముత్యాల సత్యనారాయణ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రాం రెడ్డి, తుమ్మల రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు రామవత్ వినోద్, యూత్ నాయకులు చంద్రశేఖర్, కర్ణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు, ఆటో ఢీ, ముగ్గురికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ- కొల్చారం



ఎదురెదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు, ఆటో ఢీకొన్న ఘటనలో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలైన ఘటన మండల పరిధిలోని మెదక్-జోగిపేట ప్రధాన రహదారి వరిగుంతం గేటు వద్ద శనివారం చోటు చేసుకుంది. ఆటోలో ప్రయాణిస్తున్న కొందరికి తీవ్ర గాయాలు కాగా విషయం తెలుసుకున్న కొల్చారం పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకొని క్షతగాత్రులను 108 సహాయంతో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపారు.

అంగన్వాడిల సేవలు భేష్

- మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ
- ఘనంగా నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ 44వ వార్షికోత్సవం



నవ తెలంగాణ-నర్సాపూర్

గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడి టీచర్లు, ఆయాలు అందిస్తున్న సేవలు బేష్ అని మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ అన్నారు. శనివారం నర్సాపూర్‌లోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్‌లో నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు నలభై నాల్గవ వార్షికోత్సవాన్ని, ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ డేను సిడిపిఓ హేమ భార్గవి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంతి వెస్లీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వార్షికోత్సవం సందర్భంగా అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లలకు , గర్భిణీకు, బాలింతలకు అందుతున్న సేవలపై స్టాల్ ఏర్పాటు చేశారు. మాడల్ అంగన్వాడి కేంద్రాలు, కిచెన్ గార్డెన్, పోషకాహారం, ప్రీస్కూల్ మెటీరియల్ తదితర అంశాలపై స్టాల్ ఏర్పాటు చేయగా మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీతో పాటు ఆర్జెడి ఝాన్సీ, డి డబ్ల్యుఓ బ్రహ్మాజీలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డైరెక్టర్ కాంతి వెస్లీ మాట్లాడుతూ నర్సాపూర్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు, గర్భిణీ బాలింతలకు అందుతున్న సేవలు అద్భుతంగా ఉన్నాయన్నారు. మాతా శిశు సంరక్షణ అందరి బాధ్యతని విద్య, ఆరోగ్యవంతమైన సమాజం అవసరమని అందుకోసం అంగన్వాడిలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం అంగన్వాడిలో ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. అనంతరం సీడీపీఓ హేమా భార్గవి మాట్లాడుతూ 1980లో ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలో నర్సాపూర్, రామాయంపేట ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఏర్పడ్డాయని తెలిపారు. నర్సాపూర్ ప్రాజెక్టులో 100మంది అంగన్వాడి కార్యకర్తలతో కార్యక్రమలు ప్రారంభమైందని అప్పటినుండి అంగన్వాడి సేవలో విశేష మైన మార్పులు వచ్చాయన్నారు. ఆనాడు పాలపొడి, మురుకులు, ఉప్మా అందించేవారని చెప్పారు. రాష్ట్రంలో పిల్లలు, గర్భిణీలు ఒక్కపూట పూర్తిస్థాయి భోజనం ఆరోగ్య లక్ష్మి పథకం నర్సాపూర్‌లోని ప్రారంభమైందని ఆమె గుర్తు చేశారు. పిల్లలకు, గర్భిణీలకు మహిళలకు ఆకుకూరలు పోషకాలతో కూడిన భోజనం, పాలు, కోడిగుడ్డుతో పూర్తిస్థాయిలో నేడు పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. మోడల్ అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేసి పూర్వ ప్రాథమిక విద్య, ప్రీస్కూల్ స్టడీ మెటీరియల్‌తో ఆటపాటల ద్వారా విద్యాబోధన, సృజనాత్మకత వెలికితీత కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. దీంతోపాటు అంగన్వాడి కేంద్రాల్లో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసి ఆకుకూరలు కూరగాయల మొక్కలు పెంచుతున్నామని వాటిని మధ్యాహ్న భోజనానికి వినియోగిస్తున్నామని చెప్పారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు శిక్షణ ఇచ్చి సహకరించిందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల పెరుగుదల, ఎత్తు బరువు కొలతలు ప్రతినెల ఆన్లైన్‌లో నమోదు చేస్తున్నామని తెలిపారు. ఆన్లైన్లో పిల్లల వివరాలతో పాటు కుటుంబ సభ్యుల వివరాలు పౌష్టికాహారం పంపిణీ, టి హెచ్ ఆర్ వివరాలను నమోదు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నర్సాపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు ప్రారంభం నుంచి విధులు నిర్వహిస్తున్న 9మంది సీనియర్ అంగన్వాడి టీచర్లు, 1 ఆయాను ఘనంగా సన్మానించారు. దీంతోపాటు పలువురు ఉత్తమ అంగన్వాడి టీచర్లను సన్మానించారు. అంతకుముందు గ్రాడ్యుయేషన్ సందర్భంగా నిర్వహించిన చిన్నారుల పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఆకట్టుకున్న యి. 44వ వార్షికోత్సవ సందర్భంగా ప్రాజెక్టు పరిధిలోని వివిధ అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ హేమా భార్గవి, ఏఆర్‌ఈ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ సునీత, టీఎన్జీవో అధ్యక్షులు కార్యదర్శులు నరేందర్, రాజ్ కుమార్, అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు, ఆయాలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

నీలం మధు భారీ రోడ్ షో



నవతెలంగాణ-నార్సింగి

మెదక్ లోక్ సభ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జితో పాటు మండల కేంద్రంలో శనివారం రోడ్ షో నిర్వహించారు. నీలం మధు రోడ్ షో మండల కాంగ్రెస్ నాయకులలో కొత్త జోష్‌ను, ఉత్సాహాన్ని నింపింది. ప్రజలు కూడా భారీ ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నార్సింగి ఎంపీటీసీ సత్యనారాయణ, మండల బీఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అంచనూరి రాజేష్, మాజీ ఎంపీటీసీ దొంతి సులోచన దేవదాస్‌లను మధు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రోడ్ షోలో నీలం మధు మాట్లాడుతూ శాసన సభలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలలో ఇప్పటికే ఐదింటిని అమలు చేసిందని, మిగతా హామీలు కూడా ఎన్నికల కోడ్ ముగియగానే పూర్తి చేస్తుందని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణ మాఫీ ఆగస్ట్ పదిహేను లోపు ఖచ్చితంగా అమలు చేస్తామని, ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి ప్రజలు కలత చెందాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ ఇప్పటి వరకు చేసిన అభివృధి మాటలలో తప్ప కార్యాచరణలో లేదని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. నార్సింగి ప్రజల అభీష్టం మేరకు జాతీయ రహదారి దాటడానికి ఫుట్ ఓవర్ బ్రిడ్జి తప్పనిసరిగా నిర్మిస్తామని, శాసన సభ ఎన్నికలలో గెలుపు పొందిన అనంతరం స్వల్ప కాలం లోనే మండలానికి ఒక కోటి ఇరవై అయిదు లక్షల సీసీ రోడ్ల నిర్మాణం చేశామని పేర్కొన్నారు. గోదాం పనులను పూర్తి చేసి, శాలిపెట్ రోడ్డు నిర్మాణం, వెంకటేశ్వర కళ్యాణ మండపం నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. తాను కూడా బలహీన బడుగు వర్గానికి చెందిన వాడేనని, వార్డు సభ్యుడిగా, ఉప సర్పంచ్, సర్పంచిగా పని చేసి ఎమ్మెల్యేగా పోటీ చేశానని, ఇప్పుడు మీ ముందు ఎంపీగా పోటీ చేయడానికి నిలబడ్డానన్నారు. బలహీన వర్గాల నుంచి వచ్చిన తనకు అన్ని సమస్యల పట్ల అవగాహన ఉందని, ప్రజా సేవ కోసమే పోటీ చేస్తున్నానని, తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే కేంద్ర, రాష్ట్ర నిధులతో మెదక్ ను అభివృద్ధి పరుస్తానని, ప్రజల కష్టాలు తీరుస్తానని హామీ నిచ్చారు. తనపై నమ్మకం ఉంచి తనకు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మెదక్ జిల్లా ఎన్నికల సహ ఇంచార్జి, టీ పీ సీ సేవా దల్ రాష్ట్ర కార్యదర్శి ఈరప్ప యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ ఎన్నం రాజేందర్ రెడ్డి, శంకరం పెట్ మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, జిల్లా నాయకుడు బాల్ రాజు గౌడ్, తాళ్ల కృష్ణ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు రాజు గౌడ్, యూత్ అధ్యక్షుడు స్వామి బాచి, ఫిషర్ మెన్ అధ్యక్షుడు సుధాకర్, చందు యాదవ్, సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

చిన్నపిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు

స్థిరాస్తులు కొనుగోలు చేస్తే రిజిస్ట్రేషన్ తప్పనిసరి
న్యాయమూర్తి కే.అనిత



నవ తెలంగాణ-నర్సాపూర్

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలందరూ చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా చిన్నపిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని న్యాయమూర్తి అనిత హెచ్చరించారు. శనివారం మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో నర్సాపూర్ కోర్టులో విజ్ఞాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి అనిత మాట్లాడుతూ స్థిరాస్తులను కొనుగోలు, అమ్మకాలు జరిపినప్పుడు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. తెల్ల కాగితాలపై స్థిరాస్తులు కొనుగోలు అమ్మకాలు జరప వద్దని రిజిస్ట్రేషన్ తప్పనిసరన్నారు. భార్యాభర్తల మధ్య విభేదాలు పెంచుకొని దాంపత్య జీవితాలు నాశనం చేసుకోవద్దు అన్నారు, ఇటీవల తరచూ భార్యాభర్తల మధ్య గొడవతో తగు న్యాయం నిమిత్తం మండల్ లీగల్ సర్వీస్ కమిటీని ఆశ్రయిస్తున్నారు. కుటుంబపరమైన సమస్యలు ఏదైనా తలెత్తినప్పుడు సామరస్యంగా సమస్యలను పరిష్కరించుకునే దిశగా ప్రయత్నాలు చేసి కలిసిమెలిసి ఉండాలి ఆమె గుర్తు చేశారు. అనంతరం లీగల్ సర్వీస్ బెంచ్ ద్వారా పలు పిఎల్‌సి కేసులను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు స్వరూప రాణి, ఆర్. శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ న్యాయవాది పుష్ప రాజ్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ సిబ్బంది, కోర్టు సిబ్బంది, కోర్ట్ పోలీస్ కానిస్టేబుల్స్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

29 కార్మిక చట్టాల పునరుద్ధరణకై బీజేపీని ఓడిద్దాం

దేశాన్ని రాజ్యాంగాన్ని రక్షించుకుందాం
మేడే దినోత్సవం ఘనంగా జరుపుకుందాం



నవతెలంగాణ-నిజాంపేట

138వ మేడే దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని 29 కార్మిక చట్టాల పునరుద్ధరణకై బీజేపీని ఓడించాలని దేశాన్ని రాజ్యాంగాన్ని ప్రజలను రక్షించుకోవాలని ఏఐటీయూసీ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ మెంబర్ అయ్యవారి లక్ష్మణ్ అన్నారు. నిజాంపేట మండల కేంద్రంలోని కొత్త బస్టాప్ వద్ద కరపత్రాన్ని విడుదల చేస్తూ విలేకరులతో మాట్లాడుతూ కార్మికులారా ఏకం కండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో పౌర ప్రజాస్వామ్య పాలన అంతమైందని పెట్టుబడిదారీ విధానం కొనసాగుతున్నదన్నారు. కార్మిక వర్గం దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 కార్మిక చట్టాలను సమూలంగా రద్దుచేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా 4 కోడ్‌లు తెచ్చిందన్నారు. రైతు వ్యతిరేక కేంద్ర ప్రభుత్వము 3 రైతు వ్యతిరేక చట్టాలను విద్యుత్ బిల్లులను బలవంతంగా రైతులపై ప్రజలపై రుద్దే ప్రయత్నం చేసింది. లేబర్ కోడులను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కార్మికులకు 200 రోజుల పని దినాలు కల్పించి రోజుకు 600 చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలో మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వమే జీతాలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బాలా గౌడ్, తిరునాహరి శ్రీనివాస్, ఏసు ప్రవీణ్, బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

10 సంవత్సరాలలో వేల కోట్లు కొల్లగొట్టారు

కేసీఆర్ బిడ్డ లిక్కర్ స్కాంలో జైలుకెళ్లారు
రోడ్ షోలో బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు



నవతెలంగాణ-చిలిపిచేడ్

వెంకట్రాంరెడ్డి కలెక్టర్, ఎమ్మెల్సీగా చేసి వేల కోట్లు కొల్లగొట్టారని బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘు నందన్ రావు ఆరోపించారు. శనివారం చిలిపిచెడ్ మండలంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో రైతులకు భూములు వచ్చేటట్టు చేశారా? రైతులకు న్యాయం చేశారా? పట్టాలిచ్చారా? బిఆర్ఎస్ వాళ్లు కోట్లు సంపాదించారన్నారని మండిపడ్డారు. 10 సంవత్సరాలు బీఆర్ఎస్ అధికారంలో ఉండి రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయడం చేతకాలేదన్నారు. ఆడబిడ్డలు బతుకమ్మ ఆడుతుంటే కేసీఆర్ బిడ్డ లిక్కర్ స్కాంలో వేలకోట్లు సంపాదించి జైలుకెళ్ళిందని మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు మురళీ యాదవ్ మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు రమణారావు, మండల అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, మండల అధ్యక్షులు, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎన్నికల సహా ఇంచార్జిగా ఈరప్ప యాదగిరి



నవతెలంగాణ-నార్సింగి :

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవా దల్ మెదక్ పార్లమెంటు ఎన్నికల సహా ఇంచార్జి గా మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవా దల్ కార్యదర్శి ఈరప్ప యాదగిరి యాదవ్‌ను నియమించారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవా దల్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా యాదగిరి యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ఎన్నికల సహా ఇంచార్జి బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి, దుబ్బాక శాసన సభ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మిద్దెల జితేందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

మెడికల్ కాలేజ్ సీట్లను కుదిస్తే ఊరుకోం
బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి,
నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి



నవతెలంగాణ-మెదక్

భారతదేశంలో తెలంగాణను నెంబర్-1 స్థాయిలో ఉంచిన ఘనత కేసీఆర్‌కు దక్కిందని, కాంగ్రెస్ మోసపూరిత, అబద్ధపు, అమలుకు నోచుకోని హామీలను ఇచ్చి ప్రజలను కన్ఫ్యూజ్ చేసి ఓట్లు దండుకుని గద్దెనెక్కినట్లు బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఉద్ఘాటించారు. శనివారం మెదక్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో పట్టి పీడిస్తున్న సమస్యలను ఒక్కోటిగా పరిష్కరిం చేందుకు ఆనాడు కేసీఆర్ నడుం బిగించారని తెలిపారు. పదేళ్ల పాలనలో సాగు, తాగు నీటి సమస్యలను పరిష్కరించడంతో పాటు 24 గంటల ఉచిత కరెంట్ అందించి అభివృద్ధి దిశగా అడుగులు వేసినట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మెదక్ కు 100 సీట్ల మెడికల్ కాలేజీని మంజూరు చేస్తే. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి 50 సీట్లకు మెడికల్ కాలేజీని కుదించడం జరిగిందన్నారు. మిగితా 50 సీట్లతో కొడంగల్‌లో మెడికల్ కాలేజీని ప్రారంభించేందుకు కుట్ర పన్నినట్లు ఆరోపించారు. మెదక్ మెడికల్ కళాశాల సీట్లను కుధిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అదేవిధంగా ఏడుపాయల ఆలయ అభివృద్ధికి కేసీఆర్ రూ. 100 కోట్లు మంజూరు చేస్తే. ప్రొసీడింగ్‌కు అర్థం తెల్వని స్థానిక ఎమ్మెల్యే ఆ నిధులను వెనక్కి పంపి బొక్క పెట్టారని ఆవేదన వ్యక్తంచేశారు. అక్కరకు రాని, అమలుకు నోచుకోని హామీలను ఇచ్చిన కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాన్ని, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. మెడికల్ కాలేజీ విషయంలో కోతలు విధించిందని, కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పించలేకపోయిందని, జన్‌ధన్ ఖాతా ద్వారా ఒక్క రూపాయి చెల్లించలేకపోయారని, గ్యాస్, పెట్రోల్, డీజిల్, బంగారం ధరలను అమాంతంగా పెంచుకుంటూ సామాన్య ప్రజల నడ్డివిరిచారని స్పష్టం చేశారు. దుబ్బాకలో అనేక అబద్ధపు హామీలను ఇచ్చి మోసం చేసి ఓటమిపాలైన మెదక్ బీజేపి అభ్యర్థి రఘునందన్ రావును ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఉన్నత చదువులు చదివిన విద్యావంతుడైన బీఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు ప్రజలకు సూచించారు.

కష్టాలు తెచ్చిన కాంగ్రెస్

ఎమ్మెల్యే సునీత

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది ప్రజలకు కష్టాలు తెచ్చిందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలను అమలుచేయడంలో విఫలమైందన్నారు. అదేవిధంగా డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చి తప్పారన్నారు రైతు భరోసా పెంచుతామని పెంచలేకపోయారని తెలిపారు. కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తించి కెసిఆర్ బీ ఫాం ఇచ్చి బలపర్చిన వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణ రెడ్డి, మామిళ్ళ ఆంజనేయులు జయరాజ్, కిషోర్, బట్టి లలిత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమం దేశానికే ఆదర్శం

అమరవీరుల త్యాగం మరువలేనిది
బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి
మెదక్‌లో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-మెదక్

తెలంగాణ ఉద్యమం దేశానికే ఆదర్శమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ 24వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి, ఎమ్మెల్సీలు శేరి సుభాష్ రెడ్డి, యాదవ రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలని ఉద్యమ నేత, రథసారథి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని స్థాపించారన్నారు. ఎన్నో ఏళ్ల పోరాటంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం లక్ష్యం నెరవేరిందన్నారు. అధికార గర్వంతో ఉన్న ఆనాటి కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచి రాష్ట్ర సాధన కోసం కృషి చేయడం జరిగిందన్నారు. కుట్రలు ప్రలోభాలతో ఉద్యమాన్ని ఆపాలని కాంగ్రెస్ చూసిందన్నారు. రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలోనే అన్ని రంగాల్లో రాష్ట్రం దూసుకెళ్లిందన్నారు. 10 ఏళ్లల్లో బీఆర్ఎస్ సర్కార్ ఎన్నో సమస్యల్ని పరిష్కరించి ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ పార్టీ నిలిచిందన్నారు. రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లోనూ పార్టీ విస్తరించిందని స్పష్టం చేశారు. ఉద్యమ సమయంలో కించపరిచినా ఏనాడు కుంగిపోలేదన్నారు. ప్రస్తుతం అధికారం కోల్పోయినా ఇప్పుడూ అదే ధైర్యంతో ముందుకు వెళ్తామన్నారు. బీఆర్ఎస్ జెండా మోస్తున్న కార్యకర్తలకు పాదాభివందనం తెలియజేశారు. అమరవీరుల త్యాగం మరువలేనిదని, వారి ఆకాంక్షల సాధనే ధ్యేయంగా బీఆర్ఎస్ ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మెదక్, హవేళిఘనపూర్, చిన్న శంకరంపేట్ మండల పార్టీ అధ్యక్షులు అంజగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, పట్లోరి రాజు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్లు కృష్ణ రెడ్డి, మామిళ్ల ఆంజనేయులు, జయరాజ్, కిషోర్, బట్టి లలిత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, నాయకులు కృష్ణ గౌడ్, సోములు, కిష్టయ్య, కిషన్, మాయ మల్లేశం, చంద్రకళ రవి, శ్రీకాంత్, జుబేర్, శంకర్, బాలరాజు, గట్టేష్, నగేష్, శ్రీనివాస్, జగదీష్, కిరణ్, మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
ఆదివారం | 28 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

సివిల్ ర్యాంకర్ అఖిల్ ను ఆదర్శంగా తీసుకోవాలి

ఎం.ఎల్.సి కూర రఘోత్తం రెడ్డి
నవ తెలంగాణ - కొండపాక



కొండపాక కు చెందిన సివిల్ ర్యాంకర్ బుద్ధి అఖిల్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి తెలిపారు. శనివారం కొండపాక లోని ఆయన స్వగృహం గహంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అఖిల్ ఎంపిక కావడం గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఎంతోమంది విద్యార్థులకు ఆదర్శంగా ఉంటుందన్నారు. యువత తాము ఎంచుకున్న లక్ష్యం సాధించడానికి కష్టపడి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లు గారి ఇంద్రసేనారెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నర్రా భాస్కర్ రెడ్డి , కొండపాక మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నర్రా జైపాల్ రెడ్డి , వరాలు, పి ఆర్ టి యు నాయకులు వెంకటరమణ, తిరుపతి పాల్గొన్నారు.

మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్పల్లి చంద్రం



నవతెలంగాణ-తొగుట : మే 1వ తేదీన బీఎస్ఆర్కెఎస్ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్పల్లి చంద్రం అన్నారు. శనివారం మండల కేంద్రం తొగుటలో విలేకరులతో మాట్లాడుతూ "మే 1న బీఎస్ఆర్కెఎస్ ఆధ్వర్యంలో 14 రంగాల భవన నిర్మాణ కార్మికులు పాల్గొని మేడేను విజయవంతం చేయాలని కోరారు. కార్మికుల హక్కుల సాధనకై నిరంతరం ఉద్యమాలు చేపడతామన్నారు. కార్మికుల హక్కులు సాదించాలంటే ఉద్యమాల ద్వారానే సాధ్యం అవుతుందని తెలిపారు. గతంలో మహా మహా విప్లవ మేధావులు కూడా ఎన్నికల్లో పాల్గొని కార్మికులకు ఎలాంటి మేలు చేయలేదని విమర్శించారు. ఉద్యమాలు చేయాల్సిన అవసరం ప్రతి కార్మికుడిపై ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్వాల కృష్ణ గౌడ్, ఆకుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు..

మా పార్టీ జెండాలు తొలగించడం విడ్డూరం

బిజెపి గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో శుక్రవారం దుకాణ సముదాయాలపై ఇంటి నివాసాలపై కాషాయ జెండాలు తొలగించడం విడ్డూరం అని బిజెపి పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ లు మైనార్టీ బుజ్జగింపు రాజకీయాలు మానుకోవాలి పట్టణ ప్రజలు ఇప్పుడైనా ఆలోచించి ధర్మం వైపు నిలబడే పార్టీకి అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నత్తి శివకుమార్, బిజెపి గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఐల మహేందర్, బిజెపి గజ్వేల్ పట్టణ ఉపాధ్యక్షులు మైస విజయ్, మాద్గురి నర్సింహా, బిజెపి గజ్వేల్ పట్టణ కార్యదర్శి ఢిల్లీ నవీన్, గజ్వేల్ పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు సంగేం కర్ణాకర్, సీనియర్ నాయకులు లక్ష్మరెడ్డి, దేవేందర్ పట్టణ కిసాన్ మోర్చా నూతన కమిటీ సభ్యులు పొట్టి లక్ష్మన్, మల్లేష్ యాదవ్, తలారి రాజు, మార్కంటి రాములు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని తీగలకుంటపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఇట్టిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తండ్రి ఇట్టిరెడ్డి కిష్టారెడ్డి ఇటీవల మృతి చెందగా శనివారం ఆయన కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పార్టీ మంచి కార్యకర్తను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, మండల అధ్యక్షుడు పెరుగు నరేందర్‌రెడ్డి, వైస్ఎంపీపీ తడకల రాజిరెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల మహేందర్, కొక్కుల సురేష్, పొన్నాల లక్ష్మణ్, గవ్వ వంశీధర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు వట్టిపల్లి రవీందర్‌రెడ్డి, నాయకులు సంది శ్రీనివాస్‌రెడ్డి, మెతుకు లింగారెడ్డి, వట్టిపల్లి మాధవరెడ్డి, జాలిగాం ఎల్లయ్య, దయ్యాల రాజు, ఎండీ చాంద్, సిరిగిరి సంజీవరెడ్డి, పోలవేని కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ తోటలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలి



నవ తెలంగాణ - కొండపాక

వేసవిలో ఆయిల్ పామ్ తోటలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యానవన అధికారి పండరి సూచించారు. కొండపాక మండలం బంగారం గ్రామంలో రైతు వెంక రెడ్డి కి చెందిన ఆయిల్ పామ్ తోటల క్షేత్రాన్ని శనివారం వ్యవసాయ శాఖ అధికారి ప్రియదర్శినితో కలిసి సందర్శించారు. తోటల సంరక్షణ కోసం పలు సూచనలు చేశారు. ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ అధికారి హరీష్, ఆయిల్‌ఫెడ్ ప్లాంట్ మానిటర్ అధికారి విజయ్, బందారం ఏఈవో అంజలి పలువురు రైతులు పాల్గొన్నారు.

స్లాబ్ నిర్మాణం కోసం చందా



నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు నల్ల పోచమ్మ ఆలయం గుడి వెనకాల స్లాబ్ నిర్మాణం చేయటానికి నంగునూరు గ్రామస్తులు సూదిరెడ్డి మల్లారెడ్డి బంధువులు నిర్మల్ వాస్తవ్యులు అల్లోల్ల జగన్ మోహన్ రెడ్డి కలిసి రూ.60,000లు చందా ఇచ్చారు. భక్తుల సౌకర్యార్థం చందా ఇచ్చిన దాతలను నల్ల పోచమ్మ దేవాలయం చైర్మన్ కోల మహేందర్ గౌడ్, కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీప దాస్ మున్సికి సన్మానం



నవ తెలంగాణ - సిద్దిపేట

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీప దాస్ మున్షి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి పి సి విశ్వనాథ, కార్యదర్శి రాష్ట్రఇంచార్జి రోహిత్ చౌదరి, రాష్ట్ర ప్రోటోకల్ సంబంధాల సలహాదారు లు వేణుగోపాల్ లు సిరిసిల్ల వెళుతుండగా వారిని నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులు అందరూ కష్టపడి పని చేయాలని సూచించినందుకు తెలిపారు. నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించడానికి సహకరించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, నాయకులు బొమ్మల యాదగిరి, దాస అంజయ్య, పూజల గోపిక్రిష్ణ, గాయశుద్దీన్, తప్పట శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జహంగీర్‌ను గెలిపించుకుందాం

ఉపాధి హామీ పనులను పరిరక్షించుకుందాం
సిపిఐ(ఎం)చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో
నవతెలంగాణ-చేర్యాల



భువనగిరి పార్లమెంటు సిపిఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్ ను గెలిపించుకొని ఉపాధి హామీ పనులను రక్షించుకుందామని సిపిఐ(ఎం) చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో అన్నారు.శనివారం చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలోని ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల దగ్గరికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకట మావో మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదలకు ఉపయోగకారిగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని క్రమక్రమంగా నిర్వీర్యం చేస్తూ ఈ పథకాన్ని లేకుండా చేయాలని చూస్తున్నదని అన్నారు. ఉపాధి హామీ పథకం రక్షణకై గతంలో ఎన్నో పోరాటాలు నిర్వహించినప్పటికీ పట్టింపు లేకుండా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఉపాధి కూలీలంతా ఏకమై సిపిఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ కు మన ఓట్లు వేసి గెలిపించుకోవాలని, గతంలో వామపక్ష, కమ్యూనిస్టు పార్టీల పోరాటం వల్ల ఈ పథకం వచ్చిందని పేర్కొన్నారు. గత పది సంవత్సరాల నుండి దేశంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ఈ పథకానికి అనేక రకాల పద్ధతులను మార్చుతూ పనికి తగ్గ వేతనాలు చెల్లించకుండా కూలీలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కమ్యూనిస్టుల పోరాటం వల్లనే ఈ పథకాన్ని కేంద్రంలో మోడీ ప్రభుత్వం తొలగించలేక నడిపిస్తున్నదని, మూడోసారి కేంద్రంలో మోడీ ప్రభుత్వం గనుక వస్తే మొట్టమొదటిగా ఈ పథకాన్ని రద్దు చేస్తుందని, దేశంలోని బడా కార్పొరేటు శక్తులకు లాభాలు చేకూర్చే రకంగా వ్యవహరిస్తున్నారని పేదలకు వర్తించే సేవా రంగాలైన విద్యా, వైద్యం, ఉపాధినీ దూరం చేస్తూ రైతులకు కనీస మద్దతు ధర అందించకుండా కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా పేద, మధ్యతరగతి, వత్తిదారులను, కార్మికులను, రైతులను ఇబ్బందులకు గురి చేసే మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించే దాంట్లో చైతన్యమై ఎండి. జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో రేపాక కుమార్, గుండ్ర రవీందర్, ఎండి. అజాస్, కొంగరి కష్టమూర్తి, బ్రహ్మయ్య డానియల్, తరిగొప్పుల సహదేవులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో 250 మంది రైతులు ఆత్మహత్య

ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి
నవతెలంగాణ- గజ్వేల్



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో 250 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ మండలం శ్రీగిరి పల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి పి వెంకట రామారెడ్డికి మద్దతు తెలుపుతూ మండల ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున గ్రామానికి చేరుకొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 6 గ్యారంటీలు దేవుడేరుగా కానీ పంట నష్టపోయి సాగునీరు అందగా రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఒక్క కుటుంబాన్ని కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరమార్శించలేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్యం బాగాలేకున్నా రైతుల వద్దకు వెళ్లి వారి కష్టసుఖాలను తెలుసుకుంటున్నారన్నారు. గడపగడప తిరిగినప్పుడు మేమంతా బి ఆర్ ఎస్ పార్టీ వెంటనే కారు గుర్తుకే ఓటేస్తామని ప్రజలు తెలపడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో బిజెపి పార్టీకి క్యాడర్ లేరన్నారు కాంగ్రెస్ పార్టీ అవినీతిలో కూరుకుపోయింది అన్నారు, మెదక్ గడ్డ అంటేనే బిఆర్ఎస్ పార్టీ అడ్డ అన్నారు వెంకట్రామా రెడ్డి కి గెలుపు ఎప్పుడో ఖాయమైందన్నారు, గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామారెడ్డికి శ్రీరామరక్షగా ఉన్నాయన్నారు గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అభివద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ గజ్వేల్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జేజేల వెంకటేష్ గౌడ్, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి దయాకర్ రెడ్డి, రాజిరెడ్డి, కొల్గురు ఎంపిటిసి స్వామి, వైస్ ఎంపీపీ కష్ణ గౌడ్ ఎంపిటిసి ఆంజనేయులు, అడ్వకేట్ నాగిరెడ్డి పాల రమేష్ గౌడ్, శ్రీగిరి పల్లి గ్రామస్తులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

నన్ను గెలిపించండి.. మెదక్ పార్లమెంటును అభివద్ధి చేస్తా

మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి
నవతెలంగాణ- గజ్వేల్



నన్ను గెలిపించండి. మెదక్ పార్లమెంటును మరింత అభివృద్ధి చేసి చూపిస్తా అంటూ మెదక్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో వేజ్ నాన్ వెజ్ మార్కెట్లో ప్రతి చిరు వ్యాపారులను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మెదక్ పార్లమెంటు పరిధిలో ఉన్న గజ్వేల్ నియోజకవర్గం పై ప్రత్యేక దష్టి పెడతానని ఆయన అన్నారు. గతంలో మెదక్ పార్లమెంటు అనేక అభివద్ధి జరిగిందని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాయములో అభివద్ధి జరిగిందని ఆయన గుర్తు చేశారు. మెదక్ పార్లమెంటు స్థానం కెసిఆర్ సారథ్యంలో కైవసం చేసుకుందామన్నారు. గత ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ఎంతో కృషి చేసిందన్నారు. మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. మెదక్ పార్లమెంటు ప్రజలకు తాను అందుబాటులో ఉండి వచ్చిన నిధులను అన్ని ప్రాంతాలకు విస్తరించి అభివృద్ధి చేస్తామన్నారు. మహిళలు, పురుషులు, యువకులు ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలతో తెలంగాణ అభివద్ధి సాధ్యం కాదని వంద రోజుల్లోనే తెలిసిపోయిందన్నారు. బిజెపి మతతత్వ పార్టీని దాని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ప్రధాని మోడీ మెదక్ పార్లమెంటుకు చేసింది ఏమీ లేదన్నారు. ఆ పార్టీ అభ్యర్థి రఘునందన్ రావు తప్పుడు ప్రచారాలు మానుకోవాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు రోజుకో పార్టీ మారుతూ రాజకీయ పదం కోసం తప్ప ప్రజా సంక్షేమం ఆయనకు తెలియదు అన్నారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్గా ఎంతో సేవ చేసినట్లు ఆయన గుర్తు చేశారు. గజ్వేల్, మెదక్ ,సిద్దిపేట, సంగారెడ్డి, పటాన్చెరువు, నర్సాపూర్, దుబ్బాక నియోజకవర్గం లో భారత రాష్ట్ర సమితి పార్టీకి ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తుందన్నారు. పార్లమెంటు స్థాయిలో ప్రజలు కేసీఆర్ గతంలో చేసిన అభివద్ధిని గుర్తు చేసుకొని కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. మెదక్ ,గజ్వేల్, సిద్దిపేట ప్రాంతాలకు రైల్వే లైన్ పూర్తి చేసి రైలు తెచ్చిన ఘనత కేసీఆర్ కుందనన్నారు. అన్ని ప్రాంతాలలో సమాన అభివద్ధి చేశామని ఆయన అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎఫ్డిసి మాజీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాస శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, వైస్ చైర్మన్ జకీర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కష్టారెడ్డి తో పాటు పార్టీ నాయకులు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ప్రచారంలో పాల్గొన్నారు.

భవిష్యత్తులో భాస్కర్‌కు సముచిత స్థానం

సీఎం రేవంత్ రెడ్డి భరోసా
నవతెలంగాణ- గజ్వేల్



భవిష్యత్తులో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ కు సముచిత స్థానం కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డిని భాస్కర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అన్ని ఎన్నికల్లో గజ్వేల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని పార్టీ బలోపేతానికి కషి చేయాలని అలాంటి నాయకులకు పార్టీలో సముచిత స్థానం ఎప్పటికీ ఉంటుందన్నారు. బీసీ నేతగా గజ్వేల్ నియోజకవర్గంలో మంచి గుర్తింపు ఉందన్నారు. మున్సిపల్ ఎన్నికల తో పాటు జిల్లా పరిషత్, మండల పరిషత్, సింగిల్ విండో తదితర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పై చేయి సాధించాలని ఆయన పార్టీ నేతలకు సూచించారు. అనంతరం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో భాస్కర్కు సమీక్షిత స్థానం భాస్కర్కు సముచిత స్థానం కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చినట్లు నరసారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు గజ్వేల్ నియోజకవర్గం లో బలపడుతుందన్నారు. అన్ని పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో మధుకు భారీ మెజార్టీ తీసుకొస్తామన్నారు. అదేవిధంగా హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సన్నిహితులు ముదుపు భూమిరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన ప్రకటించారు. ఆయనతోపాటు అనేకమంది కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ బలోపేతానికి కషి చేస్తారని ఆయన చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ మునిగి పోయే నావ

నవతెలంగాణ-తొగుట



బీఆర్ఎస్ పార్టీ మునిగి పోయే నావ అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బూరెడ్డి గారి విభీషణ్ రెడ్డి అన్నారు. శనివారం బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి, దుబ్బా క మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆదే శాల మేరకు రాంపూర్ కోటిలింగాల గుడిలో స్ఫటిక లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ జిల్లా కలెక్టర్ వెంకట్రామిరెడ్డికి ముంపు గ్రామాల ప్రజ లు ఎవరు ఓటు వేయరని, బీఆర్ఎస్ పార్టీ మునిగిపోతున్న పడవ అని ఎద్దే వా చేశారు. ఇక్కడ గల్లీలో, అక్కడ ఢిల్లీలో లేని పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో చందాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు, మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పర మేష్ ముదిరాజ్, జిల్లా యువ మోర్చా ఉపాధ్య క్షులు దాసరి కళ్యాణ్ దాస్ ముదిరాజ్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, అధ్యక్షులు గణేష్, మాదారం ప్రవీణ్, సింధు మహేష్, సత్యం, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ ఆత్మకూరి శ్రీకాంత్, నాయకులు సిహెచ్ అజయ్, భాను ప్రకాష్ గౌడ్, పోతరాజు శంకర్, మనోహర్, హరీష్ గౌడ్, సురేష్ మహిళలు పడాల పద్మ, నరిశెట్టి శోభ, బొడ్డు నర్సవ్వ, నరిశెట్టి మల్లవ్వ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుడిపై దాడి చేసిన ఎక్సైజ్ సిఐని సస్పెండ్ చేయాలి

భారత ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సంతోష్ నాయక్
నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



జనగాం జిల్లా తరిగొప్పుల మండలం బొత్తల పల్లె గ్రామానికి చెందిన భూక్య రవిని గుడుంబా సరఫరా చేస్తున్నాడనే నేపథ్యంతో హుస్నాబాద్ ఎక్సైజ్ సీఐ పవన్ రెడ్డి ఆ కారణంగా దాడి చేసి గాయపరచి, కులం పేరుతో దూషించిన హుస్నాబాద్ ఎక్సైజ్ సీఐ పవన్ రెడ్డిని సస్పెండ్ చేయాలని భారత ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సంతోష్ నాయక్ శనివారం డిమాండ్ చేశారు. భూక్య రవి ఏమన్నా తప్పు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి తప్ప దాడి చేసి బూటు కాలుతో తన్నే అధికారం హుస్నాబాద్ ఎక్సైజ్ సీఐ పవన్ రెడ్డికి ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ఎక్సైజ్ సీఐని వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలని, అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు .లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

ప్రభుత్వ హాస్పిటల్ వద్ద అన్నదానం

నవ తెలంగాణ - సిద్దిపేట



వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అరుణ్ ప్రతిభ పెళ్లిరోజు సందర్భంగా గవర్నమెంట్ హాస్పిటల్ లో అన్న ప్రసాద పంపిణీ చేసినట్లు వాసవి క్లబ్ అధ్యక్షుడు చకిలం రవి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్బు నిరుపేదలకు తన వంతుగా సహాయం చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు కూడా తమ సంపదలో కొంత పేదవారికి సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఇల్లెందుల నాగేందరు, సోమ దుర్గయ్య, పోశెట్టి ప్రసాద్, వాసవి మిత్రులు పాల్గొన్నారు.

పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణానికి రావాలని కాంగ్రెస్ నాయకులకు ఆహ్వాన పత్రిక



నవతెలంగాణ-తొగుట

పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణానికి రావాలని కాంగ్రెస్ నాయకులకు ముదిరాజ్ కుల సభ్యులు ఆహ్వాన పత్రిక అందించారు. శనివారం మండల కేంద్రమైన తొగుట గ్రామంలో పెద్దమ్మ ఆలయంలో వచ్చే నెల 6 తేదీన జరిగే పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహో త్సవానికి హాజరు కావాలని మెదక్ ఎంపి అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి లకు ముదిరాజ్ సంఘం నాయకులు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆహ్వాన పత్రిక అందజే శారు. ఈ కార్య క్రమంలో టిపిసిసి కార్యదర్శి రేపాక తిరుపతి, చిక్కుడు భాలమల్లు, వెంకటేష్, అంనదం, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

తొగుట చేరుకున్న దివిటి సత్తయ్య ముదిరాజ్ చేతన్య సైకిల్ యాత్ర



నవతెలంగాణ-తొగుట

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నీలం మధు ముదిరాజ్ ను భారీ మెజా రిటీతో గెలుపించాలని చైత్తన్య సైకిల్ యాత్ర దివి టి సత్తయ్య ముదిరాజ్ అన్నారు. శనివారం ఆయ న చేపట్టిన సైకిల్ యాత్ర తొగుట మండల కేంద్రా నికి చేరుకుంది. ఈ సందర్భగా ఆయన మాట్లాడు తు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బడుగు బలహిన వర్గాల ఆశాజ్యోతి నీలం మధు ముదిరాజ్ ను భారీ మెజా రిటీ గెలుపించాలని కోరారు. మీ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ, చేతి గుర్తుకు వేయాలని విజ్ఞప్తి చేశారు.

రోడ్డుకు అడ్డంగా పడిన లారీ

నవతెలంగాణ - కొండపాక



కొండపాక మండలం దుద్దెడ రాజీవ్ రహదారిపై మూల మలుపు వద్ద లారీ అడ్డంగా బోల్తా పడింది. సిద్దిపేట నుంచి హైదరాబాద్ వైపు ఐరన్ స్టీల్ లోడుతో వెళుతున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.

అక్రమంగా మద్యం తరలిస్తున్న వాహనం, మద్యం పట్టివేత



నవతెలంగాణ -నంగునూరు

సిద్దిపేట ఏసీపీ మధు ఆధ్వర్యంలో అక్రమంగా మద్యం తరలిస్తున్న వాహనం, మద్యం పట్టుకున్నట్లు రాజగోపాల్ పేట ఎస్సై యు.భాస్కర్ రెడ్డి తెలిపారు.ఎస్సై కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి...27న ఉదయం మూడు గంటలకు సిద్దిపేట - హుస్నాబాద్ జాతీయ రహదారిపై నంగునూరు మండలం ముంద్రాయి స్టేజ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా డీసీఎంలో 144 (12 క్యాటన్స్) బీర్లను అక్రమంగా సంగారెడ్డి నుండి హుస్నాబాద్ కు తరలిస్తుండగా పట్టుకున్నట్లు పేర్కొన్నారు.మద్యాన్ని, వాహనాన్ని రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ తరలించినట్లు చెప్పారు.93.6 లీటర్ల బీర్ల విలువ రూ.23,400 లు ఉంటుందని చెప్పారు.కేసు నమోదు చేశామని తెలిపారు.

అంగన్వాడిలో అన్యువల్ డే

నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో అంగన్వాడి కేంద్రం 2 లో అన్వేల్ డే ను శనివారం నిర్వహించారు. అదేవిధంగా ఆరు నెలలు నిండిన పాప రియాన్సిక, పిట్ల బాబుకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా మూడు సంవత్సరాలు నిండిన పాప చరిత్రకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ భవన, టీచర్ సునీత, ఆయా ఐలమ్మ ఆశ వర్కర్స్ అరుణ జ్యోతి, లావణ్య తోపాటు తల్లిదండ్రులు హాజరయ్యారు.

భక్తులపై దాడి చేసిన యువకులపై కేసు

నవతెలంగాణ-వర్గల్

మండలంలోని నాచారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్ద భక్తులపై దాడి చేసిన ఇద్దరు వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితులు, పోలీసులు, తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు మండలం కొక్కొండ గ్రామానికి చెందిన అశేల్లి వెంకట్ (31) తన కుటుంబసభ్యులతో నాచారం దేవస్థానం శుక్రవారం రోజున వెళ్ళారు. తమ బంధువులతో కలసి వారి గదిలో ఉండగా నాచారం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు వారి గదిలో ఉన్న మద్యం తీసుకెళ్ళే ప్రయత్నం చేయగా ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. నాచారం గ్రామానికి చెందిన యువకుడు పరిసరాల్లో ఉన్న ఇనుప రాడ్డు తో అనిల్ అనే వ్యక్తి తలపై బలంగా కొట్టడంతో తలకు గాయమై రక్తస్రావం జరిగింది. బాధితులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ భక్తులపై దౌర్జన్యం చేసిన, దాడులు చేసిన వారిపై చట్టాయమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పొన్నాలలో ఎల్లమ్మ సిద్ధోగం బోనాలు

నవ తెలంగాణ -సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయంలో మూడు రోజులపాటు ఎల్లమ్మ సిద్యోగం మరియు బోనాల వేడుకలు జరగనున్నాయి. ఈనెల 27వ తేదీన కళ్యాణ ఉత్సవాలు, 28వ తేదీన పోచమ్మ బోనాలు, 29వ తేదీన పుట్టకు ధనిపోయడం, ఎల్లమ్మ బోనాలు, 30వ తేదీన అమ్మవారి నాగవల్లి ఉత్సవాల ముగింపు కార్యక్రమం జరగనున్నట్లు పొన్నాల గౌడ సంఘం అధ్యక్షులు సాదుపల్లి శివప్రసాద్ గౌడ్, ఉపాధ్యక్షులు సాదుపల్లి బిక్షపతి గౌడ్ తెలిపారు.

ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థిని గెలిపించాలి



నవ తెలంగాణ-మద్దూరు

ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థిని ఎంపీ ఎన్నికల్లో గెలిపించాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ కోరారు. శనివారం మండలంలోని నర్సాయపల్లి, గాగిల్లాపూర్, గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే ఎస్సీ, బీసీ, మైనార్టీలపై దాడులు తప్పవని. అదేవిధంగా భారత రాజ్యాంగాన్ని బీజేపీ ప్రభుత్వం రద్దు చేసే కుట్ర చేస్తుందని ఆయన తెలిపారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, మండల కమిటీ సభ్యులు నారదాసు కనకయ్య, బెజాడి మల్లారెడ్డి, ప్రశాంత్, ఇటమైన కిష్టయ్య, మల్లయ్య, యాదగిరి, శీను, రాజు, తదితరులు పాల్గొన్నారు.

దుర్గాదేవి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే హరీష్ రావు



నవతెలంగాణ - నంగునూరు

నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో దుర్గాదేవి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ సిల్వేరి కృష్ణ ఆధ్వర్యంలో ఆలయ పూజారి నవీన్ చార్యులు హరీశ్ రావు కు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే హరీశ్ రావు ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి,సొసైటి ఛైర్మన్ కోల రమేష్ గౌడ్, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు బద్దిపడగ కిష్టారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ తిప్పని నాగేందర్, ఆలయ కమిటీ సలహాదారులు గుర్రం నారాయణ, జగ్గని బాబు, సంద యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల సీఐ, ఎస్ఐల పై ఎన్నికల సంఘానికి సీపీఐ(ఎం)ఫిర్యాదు

- మాజీ ఎమ్మెల్యే కొమ్మూరికి అనుకూలంగా వ్యవహరిస్తున్న సీఐ,ఎస్ఐలు
- సీపీఐ(ఎం)సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

ఎన్నికల కోడ్ ను పట్టించుకోకుండా అధికార కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి అనుకూలంగా వ్యవహరిస్తున్న చేర్యాల సీఐ ఎల్. శ్రీను, ఎస్ఐ దామోదర్ లపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు సిపిఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి తెలిపారు. చేర్యాల మండల కేంద్రంలోని సిపిఐ(ఎం) కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడారు.చేర్యాల సీఐ,ఎస్ఐ లు ప్రభుత్వ ఉద్యోగులుగా ఉండి రాజకీయాలకు అతీతంగా అందరికీ సమానంగా ఉండాలి తప్ప ఒక పార్టీకి కొమ్ము కాయడం సరైంది కాదన్నారు.అధికార పార్టీకి కొమ్ముకాస్తూ అనుకూలంగా వ్యవహరిస్తున్నారని గత నెల 20 న కొమురవెల్లి మండల కేంద్రంలోని దేవస్థాన ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొమ్మూరి ప్రతాపరెడ్డి, దేవస్థాన ఛైర్మన్ పి. లక్ష్మారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకుడు మహదేవుని శ్రీనివాస్ తదితరులు ఎలాంటి అనుమతులు లేకుండా ధర్మ సభ పేరుతో సభను నిర్వహించారని, దీనిపై లిఖితపూర్వకమైన ఫిర్యాదు వచ్చినా కేసు కాకుండా చేశారని తెలిపారు. చేర్యాల పోలీస్ సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాలలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎలాంటి అనుమతులు లేకుండా సభలు నిర్వహిస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రతిపక్ష నాయకులు ఏదైనా సమస్య వచ్చి పోలీస్ స్టేషన్ కు వెళితే బైండోవర్ చేస్తామంటూ బెదిరిస్తున్నారన్నారని ఆరోపించారు. ఎవరు ఏ పని మీద నైనా వారి వద్దకు వెళితే మీరు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి దగ్గరికి వెళ్లారా, ఆయనను కలిసి వస్తే లేదా ఫోన్ చేయిస్తే మీ సమస్య పరిష్కారమవుతుందని అంటున్నారని తెలిపారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో గత కొంత కాలం నుండి కాంగ్రెస్ పార్టీకి, ప్రతాప్ రెడ్డికి అనుకూలంగా వ్యవహరిస్తున్న సీఐ, ఎస్ఐ లను ఎన్నికల సంఘం ఎన్నికల విధుల నుంచి వెంటనే తప్పించాలని కోరారు. లేని పక్షంలో వీరు ఎన్నికల విధులలో గనక ఉంటే ప్రతిపక్ష పార్టీలకు ఇబ్బందులు వచ్చే పరిస్థితి ఉందన్నారు. ప్రతాప్ రెడ్డి నియోజకవర్గంలో ఓడిపోయి ఎలాంటి అధికారం లేకుండా ఉన్నాడని, ఓడిపోయిన తర్వాత ప్రజలలో మన్ననలు పొందే విధంగా వ్యవహరించాలని అలా కాకుండా పోలీసులను అడ్డం పెట్టుకొని ఎన్ని రోజులు రాజకీయాలు చేస్తారని హితువు పలికారు. అనుకూలంగా వ్యవరిస్తున్న చేర్యాల సీఐ,ఎస్ఐల పై శుక్రవారం ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం జరిగిందని, ఎన్నికల కమిషన్ న్యూఢిల్లీ, రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి కి, జనగామ,సిద్దిపేట ఎన్నికల అధికారులకు సిపిఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. వీరు ఇలాగే ఎన్నికల విధుల్లో కొనసాగితే తమ పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, రాళ్ల బండి శశిధర్, గొడ్డుబర్ల భాస్కర్ చేర్యాల, మద్దూరు మండలాల పార్టీ కార్యదర్శులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, దూల్మిట్ట మండల పార్టీ బాధ్యులు చొప్పరి రవికుమార్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, బండకింది అరుణ్ కుమార్, దాసరి ప్రశాంత్, అత్తిని శారద, సింగిరెడ్డి నవీన, నాయకులు ముస్త్యాల ప్రభాకర్, ఇప్పకాయల శోభ, బోయిని మల్లేశం, ఆముదాల రంజిత్ రెడ్డి, గొర్రె శ్రీనివాస్, స్వర్గం శ్రీకాంత్ పాల్గొన్నారు.


జోరుగా బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-మర్కుక్

హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్లమెంటు ఎన్నికలలో కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సరైన సమయం ఇదేనని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు అన్నారు.శనివారం మండల పరిధిలోని శివారు వెంకటాపూర్ గ్రామంలో మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం ఇంటింటా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాలప్రజలను మోసం చేసిన నయవంచన కాంగ్రెస్, బిజెపి పార్టీలను ఈ ఎన్నికలలో బుద్ధి చెప్పాలన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కరెంటు కష్టాలు మొదలైయ్యాయన్నారు.గ్రామాలలో ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీ కి మద్దతు ప్రకటిస్తున్నరన్నారు.బీఆర్ఎస్ మెదక్ పార్లమెంటు అభ్యర్థి పి.వెంకట్రామిరెడ్డికి,కారు గుర్తుకు ఓటు వేసి భారి మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండలాధ్యక్షులు రాజబోయిన కష్ణ యాదవ్, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య,మాజీ సర్పంచులు లక్కాకుల నరేష్,ఆశోక్,ప్రసన్న సుధాకర్ రెడ్డి, గాయత్రి బాల నర్సయ్య, ఆయా శాఖల మాజీ డైరెక్టర్లు బబ్బురు రాందాస్ గౌడ్,పత్తిబాబు యాదవ్,సంతోష్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ స్వామి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాంమోహన్ రెడ్డి,గ్యారా మల్లేశం,జయరాం, సతీష్,మల్లేశం,కిషన్,కార్యకర్తలు తదితరులున్నారు.

హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ భూమి రెడ్డి తో పాటు పలువురు కాంగ్రెస్ లో చేరిక



నవ తెలంగాణ - కొండపాక

మాజీ సీఎం నియోజకవర్గమైన గజ్వేల్ నియోజకవర్గం లోని కొండపాక మండలానికి చెందిన పలువురు నాయకులు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మడుపు భూంరెడ్డి తోపాటు పలువురు నాయకులు కాంగ్రెస్ లో చేరారు. ఉమ్మడి కొండపాక మండలానికి చెందిన ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చింతల సాయిబాబా, మర్పడగ ఎంపిటిసి ఆంజనేయులు, పిఎస్ఆర్ సంస్థ ఛైర్మన్ కుకునూరుపల్లి సర్పంచ్ భర్త పోల్కంపల్లి నరేందర్, కుకునూరుపల్లి మాజీ ఎంపీటీసీలు తూము మహేందర్, ఇంద్ల కనకయ్య, ముద్దపూర్ శ్రీకాంత్ రెడ్డి, వెంకటరెడ్డి లతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరి వెంట డిసిసి అధ్యక్షులు తూముకుంట నరసారెడ్డి డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి ఎలక్షన్ రెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్ సురేందర్ చారి కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగారావు కుకునూరుపల్లి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కష్టారెడ్డి మల్లేశం కనక రాములు తదితరులు ఉన్నారు. కాగా మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు శుక్రవారం రాత్రి హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మడుపు భూంరెడ్డి డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డిలను కలిసి చర్చలు జరిపారు.

జాలపల్లిలో సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-మద్దూరు

భువనగిరి సీపీఐ(ఎం) పార్టీ ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎం పార్టీ అభ్యర్థి జహంగీర్‌ను ఎంపీ ఎన్నికల్లో గెలిపిస్తే ప్రజల పక్షాన పోరాడి పార్లమెంట్లో ప్రశ్నిస్తాడని ఆయన తెలిపారు. మతతత్వ బీజేపీ పార్టీని ఎంపీ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు రాజు, రాములు, కనకయ్య, బుచ్చయ్య, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ వైఫల్యాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

జడ్పీటీసీ కద్తాల రవీందర్ రెడ్డి



నవ తెలంగాణ-దుబ్బాక : మాజీ సీఎం కేసీఆర్ సర్కారు అన్నదాతల సంక్షేమం, అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి రాగానే తెలంగాణలో కరువు వచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల వైఫల్యాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని జడ్పీటీసీ సభ్యుడు కద్తాల రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం దుబ్బాకలో విలేకరుల వారు మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ సర్కారు రైతు ప్రభుత్వమన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో రైతులకు ఏనాడు ఇబ్బందులు కలగకుండా గుండెల్లో పెట్టుకొని చూసిందన్నారు. కాంగ్రెస్ సర్కారు వచ్చి రైతులకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయని, కరెంటు కోతలతో నీళ్లు లేక అనేకమంది రైతుల పొలాలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని త్వరలో జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ దుబ్బాక మండలాధ్యక్షుడు బాణాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కొత్త కిషన్ రెడ్డి, పోలబోయిన నారా గౌడ్,శెట్టి కృష్ణంరాజు,మాజీ సర్పంచ్ కాస నాగభూషణం, పలువురు పాల్గొన్నారు.

తనిఖీల్లో రూ.1,06,140 నగదు పట్టివేత



నవతెలంగాణ-బెజ్జంకి

ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందిగా అమలు చేస్తున్న దృష్ట్యా మండలంలో శుక్రవారం నుండి శనివారం వరకు వాహన తనిఖీలను విస్తృతం చేశామని సీఐ శ్రీను తెలిపారు. వాహన తనిఖీల్లో రూ.1,06,140 నగదు పట్టుబడిందని ఎస్ఐ క్రిష్టారెడ్డి తెలిపారు.పట్టుబడిన నగదును చట్టపరమైన చర్యల నిమిత్తం ఎన్నికల అధికారులకు అందజేసామని ఎస్ఐ వెల్లడించారు..

ఆయిల్ పామ్ పంటల సాగుతో మెరుగైన ఫలితాలు



నవతెలంగాణ-మర్కుక్

ఆయిల్ పామ్ పంటల సాగుతో రైతులు మెరుగైన ఫలితాలు పొందవచ్చని జిల్లా ఉద్యాన అధికారి సువర్ణ అన్నారు.శనివారం మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో రైతు సుధాకర్ రెడ్డి ఆయిల్ ఫామ్ తోటలో వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పూల గుత్తులను తీయు విధానం పై రైతు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా ఆయిల్ ఫామ్ డిప్యూటీ మేనేజర్ ప్రవీణ్ రెడ్డితో కలసి నిర్వహించారు. ఈ వారు మాట్లాడుతూ భారత వంటనూనె పరిశ్రమ, అమెరికా, చైనా, బ్రెజిల్ తర్వాత నాలుగవ అతిపెద్ద పరిశ్రమ, పామాయిల్ ను బేకరీ ఉత్పత్తుల, తయారీకి గృహ అవసరాలకు వినియోగిస్తున్నరన్నారు. ఒక ఎకరా వరి సాగుకు అవసరమైన నీటితో 4 ఎకరాల పామాయిల్ పంటను సాగు చేయవచ్చని తెలిపారు. రైతులు నీటి యాజమాన్యం ఎరువుల యాజమాన్యం , పురుగుల యాజమాన్యంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వాతావరణాన్ని బట్టి మొక్కల పాదులలో తగినంత తేమ ఉండేలా నీరు అందించాలన్నారు.ఆయిల్ పామ్ చెట్టు నాటిన 14 నెలల నుండి పూతకు వస్తాయని చెట్టు తొలి దశలో వేరు వ్యవస్థ బాగా అభివద్ధి చెంది నీరు పోషకాలు గ్రహించి చెట్టు బాగా పెరగాలంటే ఈ పూలగుతులను వెంటనే తుంచివేయాలన్నారు. ఈ పుగుత్తులను మొక్క నాటిన నుండి 30 నెలలు వచ్చేంతవరకు తీసివేయాలన్నారు. వీటి సాగుకు నీళ్లు సమృద్ధిగా ఉండాలి రోజుకు ఒక మొక్కకు దాదాపు 200 లీ. నీరు అవసరమన్నారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతుకు ప్రతి 15 రోజులకోసారి డబ్బులు చేతికొస్తాయి. ఉత్పత్తి ప్రారంభమైన తర్వాత ఒక్కో చెట్టు గెలలు ఒక్కోసారి పక్వానికి వస్తాయన్నారు. ప్రతి 15 రోజులకోసారి గెలల్ని కోయాలని,కోసిన గెలల్ని గంటల వ్యవధిలోనే కంపెనీకి చేర్చాలన్నారు. దిగుబడికి తగ్గట్టు కంపెనీనే నేరుగా రైతు బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేస్తుందని,దీంతో రైతులు అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి టి నాగేందర్ ,ఉద్యాన అధికారి సౌమ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు విష్ణు వర్ధన్, రజనీకాంత్ విజయ్, రైతులు ,తదితరులున్నారు.

బీజేపీ బీఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందం చేసుకున్నాయి

మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు



నవ తెలంగాణ- మిరు దొడ్డి

బీజేపీ బీఆర్ఎస్ పార్టీలు రెండు చీకటి ఒప్పందం కుదుర్చుకున్నాయని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు అన్నారు. దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి, అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రాల్లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 100 రోజుల కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు మెరుగుపడుతున్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా రంజక పాలనను చూసి బా, భాజపాలు ఓర్వలేక నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నాయన్నారు. పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ఎజెండా అన్నారు. పేదలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. ఎన్నికల అనంతరం గ్రామాల్లో పర్యటించి ఇల్లు లేని నిరుపేదల వారి జాబితా తయారుచేసి సొంతింటి కలను సాకారం చేస్తామన్నారు. బీసీ బిడ్డను ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. భారాస అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో దౌర్జన్యాలు , అవినీతి అక్రమాలు జరిగాయన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. అబద్ధపు పునాదుల మీద స్వార్థ రాజకీయాలకు పాల్పడుతున్న భారాస, భాజపాలకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం బాధ్యుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. కల్వకుంట్ల కుటుంబం ఎక్కడి నుంచి ప్రారంభమైందో అక్కడికి పంపించే వరకు విశ్రమించమన్నారు. మంత్రి ముత్యంరెడ్డి హయాంలో చేసిన అభివృద్ధిని పూర్తిగా తీసుకొని భవిష్యత్తులో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజేశం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూమా గౌడ్ రాజు భాస్కర్ గుట్ట హర్షద్ వెంకట్ గౌడ్ అశోక్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆధారాలు లేని నగదు, వస్తువులు తరలిస్తే చర్యలు తప్పవు






నవతెలంగాణ-కోహెడ

నిరాధారమైన నగదు, వస్తువులు తరలిస్తే చర్యలు తప్పవని ఎస్సై సిహెచ్.తిరుపతి అన్నారు. శనివారం మండలంలోని బస్వాపూర్ గ్రామ పరిధిలో వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో కరీంనగర్ నుండి అక్కన్నపేటకు వెళ్తున్న కారులో అక్కన్నపేట గ్రామానికి చెందిన తిప్పాని శ్రీహరి ఎలాంటి ఆధారాలు లేని 25 తులాల బంగారు గొలుసును తరలిస్తున్న క్రమంలో ఎస్సై తిరుపతి పట్టుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 25 తులాల బంగారు గొలుసు సుమారు 16 లక్షల 25 వేల విలువైనదిగా గుర్తించినట్లు తెలిపారు. అలాగే సీపీ ఆదేశాల మేరకు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం నిరాధారమైన వస్తువులు తరలించినట్లయితే చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట కానిస్టేబుల్‌లు ఖాన్, తదితరులు ఉన్నారు.

నవ తెలంగాణ-రాయపోల్

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.50 మించి డబ్బులు తీసుకెళ్లకూడదని తొగుట సిఐ లతీఫ్ అన్నారు. శుక్రవారం రాత్రి రాయపోల్ మండల వ్యాప్తంగా రాయపోల్ ఎస్ఐ రఘుపతి సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు లోక్ సభ ఎన్నికల సందర్భంగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు.రూ.50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. వాహనాల తనిఖీ నిర్వహించేటప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాహనదారులు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. సీజ్ చేసిన డబ్బులు, బంగారు నగలను కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ సెల్లో అప్పగించడం జరుగుతుందన్నారు. సంబంధిత బాధితులు సరియైన ధ్రువపత్రాలు తీసుకుని వెళ్లి రిలీజ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎస్సై రఘుపతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు



నవతెలంగాణ-తొగుట

బీఆర్ఎస్ పార్టీ నుండి పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. శనివారం మండలంలోని వెంకట్రావు పేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ చెందిన యువకులు బీఆర్ఎస్ సోషల్ మీడియా, యూత్ లీడర్ బెజ్జనబోయిన ప్రవీణ్, నాయకులు సూతారి ఆంజనేయులు, గంగోళ్ళ ప్రశాంత్, బేగారి శేఖర్, మహ్మద్ సాజిద్‌లు కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మెదక్ ఎంపి అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సి, బీసీ లకు విలువ లేదని భావించి కాంగ్రెస్ పార్టీలో బహుజన బిడ్డ నీలం మధు ముదిరాజ్ ఎంపీ టికెట్ ఇవ్వడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మాజీ సర్పంచ్ చెరుకు విజయ్ రెడ్డి, సిలివేరి రాంరెడ్డి, కుంభల శ్రీనువాస్, ఉపాధ్య క్షులు బెజ్జనబొయిన అనిల్, గ్రామ అధ్యక్షులు మిద్దె సంతోష్, సీనియర్ నాయకులు రాములు, బాలకృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు సమన్యాయం



నవతెలంగాణ-దుబ్బాక

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు సమన్యాయం దక్కుతుందని, అధికారంలోకి వచ్చిన 120 రోజుల్లోనే 5 హామీలు నెరవేర్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ సర్కారేదేనని కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15లోగా రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతారని స్పష్టం చేశారు. శనివారం దుబ్బాక మండల పరిధిలోని సీఎస్ఆర్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ చెరుకు శ్రీనివాసరెడ్డితో కలిసి వారు మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కారు అందిస్తున్న ప్రజా పాలన పట్ల యావత్ తెలంగాణ ప్రజానీకం నీరాజనాలు అందిస్తున్నారన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టులో వేలమంది భూముల్ని అన్యాయంగా లాక్కున్న వెంకట్రామారెడ్డిని, మత విద్వేషాలు రగిలించే బీజేపీని చిత్తుగా ఓడించాలన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి రేవంత్ రెడ్డి సర్కారుకు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్‌లోకి పలువురు చేరిక

కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థి నీల మధు ముదిరాజ్, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో మిరుదొడ్డి పీఏసీఎస్ ఛైర్మన్ రాజలింగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ నర్రిల చంద్రం, అక్బర్ పేట భూంపల్లి,మిరుదొడ్డి మండలాలకు చెందిన సుమారు 74 మంది మాజీ ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎంపీపీ గజ్జెల సాయిలు కాంగ్రెస్ లో చేరికయ్యారు. బీఆర్ఎస్ నాయకులు,దుబ్బాక రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు వంగ బాల్ రెడ్డి,దుబ్బాక పీఏసీఎస్ డైరెక్టర్లు గజభీంకార్ బాలరాజు, ఆస బూదవ్వ వనం రేణుక,బాల్ రెడ్డి,రాంజ్యా బోయ యాదగిరి, బీడీ కార్మిక సంఘం జిల్లా నాయకులు తుమ్మ శంకర్ సహా పలువురు కాంగ్రెస్ లోకి చేరికయ్యారు.కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రతిన బూనారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనంతుల శ్రీనివాస్,కొంగర రవి,నర్మేట ఏసు రెడ్డి,కద్దూరి రవీందర్ రెడ్డి,మంద శ్రీనివాస్,ఉషయ్యగారి రాజిరెడ్డి, ఆకుల భరత్,ఆకుల దేవేందర్, సల్కం మల్లేశం యాదవ్,మట్ట కిషన్ రెడ్డి,గడిల జనార్దన్ రెడ్డి,మచ్చ శ్రీనివాస్,పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ కాల్వ నరేష్,మాజీ సర్పంచ్ లు,పలువురు కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

సీఎం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్



నవతెలంగాణ-గజ్వేల్

సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్ షాహినా సమీర్ శనివారం సీఎం క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సమీర్‌కు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సమీర్ గతంలోనూ కాంగ్రెస్ పార్టీలోనే క్రియాశీలక కార్యకర్తగా పనిచేశారు. 2018 మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన ఏకైక కౌన్సిలర్ గా ఆయనకు ముద్ర ఉంది. కాంగ్రెస్ పార్టీకి అనుకున్న స్థానాలు రాకపోవడంతో అప్పటి మంత్రి హరీష్ రావు ప్రోత్సాహంతో బీఆర్ఎస్ పార్టీ చేరిపోయారు. ఆ తర్వాత మున్సిపల్ పాలకవర్గంలో కౌన్సిల్ సభ్యులు మధ్య సఖ్యత లేక ఒక్కొక్కరు కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నట్లు సమాచారం. కాగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి మిగతా కౌన్సిల్ సభ్యులు కూడా చర్చిస్తున్నట్లు తెలుస్తుంది.

మే 3 నుంచి వేసవికాల సైక్లింగ్ శిక్షణ

కోచ్ సంజీవ్



నవ తెలంగాణ-సిద్దిపేట

వేసవికాల సైక్లింగ్ శిక్షణ తరగతులు మే 3 నుంచి ప్రారంభిం చడం జరుగుతుందని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సైక్లింగ్ కోచ్ సంజీవ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్న ఖేలో ఇండియా సెంటర్‌లో డిస్టిక్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ నాగేందర్ సమక్షంలో శిక్షణ ఉంటుదని తెలిపారు. ఉదయం 5:30 నుండి 8 గంటల వరకు, సాయంత్రం 4 నుండి 6 వరకు శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఎవరి సైకిళ్లు వారే తెచ్చుకోవాలని, సైక్లింగ్ డ్రెస్, హెల్మెట్, వాటర్ బాటిల్ ఎవరి వారు తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు నెంబర్ 9640760193ను సంప్రదించాలని కోరారు.

పరిస్థితి విషమించి వ్యక్తి మృతి

నవతెలంగాణ-బెజ్జంకి

చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కల్లెపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కొరికుప్పుల సత్తయ్య(50) ఇటీవల అవసరాల దృష్ట్యా తన ఇల్లు,ట్రాక్టర్‌పై తీసుకున్న రుణం తీర్చడం కష్టంగా మారడంతో వ్యవసాయ బావి వద్ద శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. మెరుగైన చికిత్స కోసం సిద్దిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించగా వైద్యులు హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి రాత్రి సమయంలో మృతిచెందాడు. మృతుని కుమారుడు హరీశ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ క్రిష్టారెడ్డి తెలిపారు.మృతునికి భార్య శోభ, ముగ్గురు కుమారులున్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో గతంలో కారోబార్‌గా గ్రామానికి సేవలందించిన చింతల కిష్టయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ పెడతల అమరేందర్ రెడ్డి అమెరికా నుంచి రూ.10 వేలు తాజా మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పెడుతల ఎల్లారెడ్డికి పంపించగా ఎల్లారెడ్డి మృతుని కుటుంబా సభ్యులను పరామర్శించి మృతుని కుటుంబ సభ్యులకు రూ.10 వేలను అందజేశారు. కార్యక్రమంలో కొంగరి గిరిధర్, అల్లిబిల్లి రాములు, బత్తిని వెంకటేశ్వర్లు, మేరిండ్ల శ్రీనివాస్, ఉప్పలంచి చంద్రమౌళి, కొంగరి శ్రీధర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి

మెదక్ పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి ఏటి ఆంజనేయులు



నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం పాలమాకుల గ్రామానికి చెందిన ఏటి ఆంజనేయులు మెదక్ పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మీకోసం బడుగు బలహీన వర్గాల అభివద్ధి కోసం మీ బిడ్డగా మీ ముందుకు వస్తున్న నన్ను ఆదరించాలని కోరారు. నన్ను గెలిపించినట్లయితే పేద ప్రజల కష్టాలను పేద బిడ్డగా తుడుస్తానని తెలిపారు.గత 10 సంవత్సరాలలో ఏ నాయకుడు చేయనంత అభివద్ధిని చేస్తానని చెప్పారు. మెదక్ జిల్లాలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తా, పారిశ్రామిక రంగాల అభివద్ధికి తోడ్పడుతానన్నారు.పారిశ్రామిక రంగాలలో స్థానికులకు 30 శాతం ఉద్యోగ వాటా వచ్చేటట్లు కేంద్రంతో కొట్లాడి ఫ్యాక్టరీలలో 30 శాతం స్థానికులకే ఉద్యోగాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని చెప్పారు. కాలుష్య కూరల్లో చిక్కుకున్న ప్రతి గ్రామాన్ని సందర్శించి అక్కడ ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు అందరితో మాట్లాడి ఆ గ్రామంలో ప్రజలకు ఎలాంటి అనారోగ్యం వచ్చినా దానికి పూర్తిగా ప్రభుత్వమే ఖర్చు భరించి వైద్యం చేయించేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. అలాగే నిరుద్యోగ, యువతీ, యువకులకు స్థానిక పారిశ్రామిక రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. రైతులకు ధాన్యం కేంద్రమే కొనేలా చర్యలు తీసుకునే విధంగా కేంద్రాన్ని ఒప్పిస్తానని, ధాన్యానికి మద్దతు ధర పెంచి రైతుబంధు పెంచి రైతులకు అందించే విధంగా పోరాడతానన్నారు. నిత్యావసర సరుకులు, వంటగ్యాసు ధర తగ్గించే విధంగా అలాగే పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించే విధంగా పార్లమెంట్ లో నా గొంతు వినిపిస్తానని తెలిపారు.అలాగే మెదక్ పార్లమెంటు సెగ్మెంట్లలో ఏడు నియోజకవర్గాలలో కూడా ప్రతి గ్రామానికి మూడు కోట్ల ఎంపీ నిధులతో ప్రతి గ్రామాన్ని కూడా అభివద్ధి ప్రాంతంలో నడిపిస్తానని అన్నారు.